

# రోడ్డున పడ్డాం..రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలి

## మహిళలకు వరం ఆటో డ్రైవర్లకు

## శాపం లిరెండు లక్షల కుటుంబాలు రోడ్డున పడ్డాయి

## ప్రతినెల 30 వేల ఆర్థిక సాయం చేయాలి

## నగరంలో ఆటో డ్రైవర్ల మనోవేదన

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్10:ఏం తప్పు చేశామని మా ఆటో డ్రైవర్ల పొట్టమీద కొట్టిర్రు అని ఆటో డ్రైవర్ల మదన పడుతున్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం అమలుపరిచిన నేపథ్యంలో రాష్ట్ర మహిళలు బస్సు టికెట్ కొనలేని దుస్థితిలో ఉన్నారా మా కుటుంబాన్ని ఎలా పోషించాలి,మా ఆటోలను ఏం చెయ్యాలని ప్రశ్నిస్తున్నారు.గత రెండు రోజులుగా గిరాకీలు లేక అటు ఫైనాన్స్ చెల్లించలేక ఇటు ఇంటికి సరుకులు తీసుకుపోలేక,రేపు రేపు అద్దెలు చెల్లించలేక, పిల్లల ఫీజులు కట్టలేక మా ఆటోవాళ్ళ బతుకులు చితికిపోతాయని ఆందోళన చెందుతున్నారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ ద్వారా దాదాపు 2 లక్షల మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడనున్నాయి.పథకాలు ప్రజలందరికి ఉపయోగపడేలా ఉండాలి కానీ లక్షల కుటుంబాలు రోడ్డున పడేలా ఉండకూడదు అంటున్నారు.త్రీ వీలర్ లోకల్ ఆటోల డ్రైవర్లకు ప్రతి నెల 30 వేల రూపాయల ఆర్థిక సహాయం,ఫోర్ వీలర్ ఆటో క్యాబ్ డ్రైవర్లకు 40 వేల రూపాయల ఆర్థిక సహాయం,ఫోర్ వీలర్ కార్,తుఫాన్ (కూజర్) డ్రైవర్లకు ప్రతీ నెల 40 వేల ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజల మీద ఆధారపడి బ్రతికే ప్రతి డ్రైవర్ అన్న తినే అన్నంలో మన్ను పోసిన ప్రభుత్వం డ్రైవర్ అన్నల కుటుంబాలను ఆదుకోవాలని ఆటో సంఘాలు వేడుకుంటున్నాయి.



### రాచకొండ లక్ష్మీనరసింహస్వామి నీ దర్శించుకున్న ప్రజానీకం

### దాతలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రాచప్ప సమితి సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాచకొండలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడంజరిగింది రాచకొండ లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి నాలుగవ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వామివారికి అభిషేక అలంకరణ మరి పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి కల్యాణం నిర్వహించడం జరిగింది ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు స్వామివారి కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కోయిలగూడెం భక్త బృందం చే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదాన కార్యక్రమానికి దాతలుగా పద్మశ్రీ గజం గోవర్ధన్ దాతలుగా నిలిచారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డిరాజప్ప సమితి సభ్యులు కృష్ణకుమార్ సూరపల్లి వెంకటేష్ కడారు అంజిరెడ్డి నిమ్మల నాగేష్ వైద్యుల శ్రీదేవి రాసాల శ్రీకాంత్ రమాదేవి సలాం విడమ్ సాయి కిషోర్ మోఖ్య నాయక్ జరుకుల భాస్కర్ లక్ష్మణ్ నాయక్ కళ్యాణం నిర్వహించిన వారు సాధు వెంకన్న దంపతులు సురక్షితం దంపతులు లక్ష్మణ్ నాయక్ దంపతులు పద్మశ్రీ గోవర్ధన్ దంపతులు మరియు ఆరు జిల్లాల నుంచి భక్తులు తదితరులు పాల్గొన్నారు



## మృతి చెందిన మిత్రుని

## కుటుంబానికి చేయూతనందించిన చిన్ననాటి మిత్రులు

## కొండల్ రెడ్డి కుటుంబానికి

## 32 వేల ఆర్థిక సహాయం అందజేసిన క్లాస్ మెంట్స్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాచారం గ్రామానికి చెందిన కొండల్ రెడ్డి మరణించడంతో చిన్ననాటి పాఠశాల మిత్రులు కొండల్ రెడ్డి కుటుంబానికి 32వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు కొండల్ రెడ్డి చనిపోవడం బాధాకరమని చిన్ననాటి నుండి అందర్నీ కలుపుకొని తిరిగేవాడని చిన్ననాటి మిత్రులను గుర్తుచేసుకొని అందర్నీ ప్రతి పండుగకు పెళ్లిళ్లలో పేరంటాలలో అందర్నీ గుర్తు చేసేవాడని ప్రతి మిత్రుని కలిసేవాడని కొండల్ రెడ్డి చనిపోవడం బాధాకరమని అన్నారు చిన్ననాటి మిత్రులు కొండల్ రెడ్డి కుటుంబాని ఓ ఓదార్చి కొండల్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మొగిలి లక్ష్మణ్ సాగర్ అబ్బయ్య ప్రకాష్ దశరథ సాయిలు కొండల్ రెడ్డి కుటుంబాన్ని ఓదార్చి న కార్యక్రమంలో పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోగ్యం

## బాగుండాలని శ్రీ సుదర్శన మహహెూమంలో పాల్గొన్న

### సంస్థాన్ మాజీ జెడ్పిటిసి ( ఆసరా ఫౌండేషన్ చైర్మన్ ) బొల్ల శివశంకర్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్రం సాధించిన మహానేత జాతీయ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అనారోగ్యంతో ఉన్న నేపథ్యంలో త్వరగా కోలుకోవాలని కెసిఆర్ అభిమాని ఉద్యమ నాయకులు చేనేత సహకార సంఘం జాతీయ నాయకులు శ్రీ సుదర్శన మహా హెూమం నిర్వహించి అహెూ బిలం శ్రీ నరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా కెసిఆర్ గారికి ప్రజల భగవంతుని ఆశీస్సులు ఉండాలని నిర్వహించారు బిఆర్ఎస్ నాయకులు చేనేత జాతీయ నాయకులు సంస్థాన్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు మాజీ జడ్పిటిసి బొల్ల శివశంకర్



## రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్10:ఉప్పల్ ప్రభుత్వ హాస్పటల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి పథకాలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం ద్వారా అభినందనీయం అని అలాగే మహాలక్ష్మి ద్వారా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా మహిళలకు ఎంతో ఉపయోగం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ మనోహర్,డిప్యూటీ డిఎంహెచ్ఎం నారాయణ రావు,కార్పొరేట్లలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజు,బండారు శ్రీవాణి,దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గొల్లురి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## వనస్థలిపురం బచ్పన్ స్కూల్లో ఇంటర్ స్కూల్ కాంపిటీషన్స్

ఎల్బీనగర్ ,10 డిసెంబర్ విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్యా బోధన చేస్తూ వారి అభ్యున్నతి కోసం తమవంతు కృషి చేస్తున్నామని బచ్పన్ విద్యాసంస్థల రీజినల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. వనస్థలిపురం హిల్ కాలనీలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో శనివారం నాడు ఇంటర్ స్కూల్ కాంపిటీషన్స్వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐదు బ్రాంచ్ ల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ వేడుకలకు కె శ్రీకాంత్ రెడ్డి తో పాటు, కే రూపా రెడ్డి ఈ కాలనీ బచ్పన్ స్కూల్ ప్రిన్సిపల్ కల్పవల్లి, సరూర్నగర్ బచ్పన్ స్కూల్ డైరెక్టర్ సునీత రెడ్డిలు హాజరై జ్యోతి జ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. లిటరరీ, ఫైన్ ఆర్ట్స్, స్పోర్ట్స్, విభాగాలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వనస్థలిపురం మరియు మన్సురాబాద్ ప్రధానోపాధ్యాయురాలు కల్పవల్లి, బచ్పన్ ఇంచార్జ్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం నుంచి విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించడం వల్ల వారిలోని ప్రతిభకు పదును పెట్టి మరింత ఉన్నత స్థాయిలో కృషి చేసి ఎన్నో విజయాలు సాధించడానికి కృషి చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ పోటీలలో బచ్పన్ స్కూల్ విద్యార్థులు బహుమతులు సాధించారు. విజేతలైన వారికి ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.




# గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం

## రిజర్వేషన్లు మారుతాయా? పాత రిజర్వేషన్లే కొనసాగేనా

నల్లగొండ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి...తెలంగాణరాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలకు 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రస్తుతం కొనసాగుతున్న పాలకవర్గం పదవీకాలం 2024 జనవరి 31న వస్తుంది. 2024 ఫిబ్రవరి నుండి నూతన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నిక కావలసి ఉంటుంది. 2018 లో పాలకవర్గం రిజర్వేషన్ 5 సంవత్సరాలకు ఒక కాలపరిమితి, మరొక 5 సంవత్సరాలకు 2 పర్యాయములు సర్పంచులు, వార్డు సభ్యులు 10 సంవత్సరాల కాలానికి ఒకే రిజర్వేషన్ కొనసాగుతుందని చట్టం చేయడం జరిగింది. ఈ విధానం రూపొందించిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మారింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతున్న ప్రభుత్వం గత ప్రభుత్వం రూపొందించిన10 సంవత్సరాల కాలపరిమితి మరియు రెండు పర్యాయాల రిజర్వేషన్ మారుస్తుందా...? లేదా అనేది రాజకీయ నాయకుల సమాలోచన గ్రామపంచాయతీ ఎన్నికల కోసం సిద్ధమవుతున్న ఆశావాహులు ఆశతో రిజర్వేషన్ మారుతుందా...? లేదా అని రాజకీయ నాయకులు సందిద్ద%శీ% లో ఉన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ, జనరల్, మహిళా రిజర్వేషన్ ఆశావాహులు అవకాశం కోసం వేయి కండ్లతో ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ వద్ద 224 నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు గురించి గవర్నర్ సంతకం కోసం ఫైల్ పెండింగ్లో ఉంది. ఎన్నికల నోటిఫికేషన్ సమయం వరకు నూతన 224 గ్రామ పంచాయతీల ఏర్పాటు గురించిన పెండింగ్ ఫైల్ పై సంతకం పెడితే మొత్తం 12,769 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒకవేళ గవర్నర్ సంతకం కానీ 224 నూతన గ్రామపంచాయతీలో ఏర్పాటు గురించిన అంశం పెండింగ్లో ఉంటే పాత గ్రామపంచాయతీలు అయిన 12,769 గ్రామపంచాయతీలకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2024వ సంవత్సరం ఎన్నికల సంవత్సరం గా మారుతుంది. ఎందుకనగా 2024 గ్రామపంచాయతీ ఎన్నికలు, మండల పరిషత్తు ఎన్నికల్లో ఎంపిటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జిల్లా పరిషత్ చైర్మన్, ఖాళీ అయినా శాసనమండలి సభ్యుల ఎన్నిక, పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి.




## చీర్యాలలో ఉచిత వైద్య శిబిరం

కీసర,వార్తమిర్రర్,డిసెంబర్10:అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జాతీయ మానవ హక్కుల సంఘం మేడ్చల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బర్లపాటి అరవింద్, ఎన్ఎస్యుఐ జిల్లా జనరల్ సెక్రెటరీ కొమ్ము ప్రవీణ్ కుమార్ చీర్యాల్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.గ్రామస్తులంతా వైద్య శిబిరంలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సినీనటి సివిఎల్ నరసింహారావు,సర్పంచ్ తుంగ ధర్మేందర్,ఉప సర్పంచ్ తిరుమల్ రెడ్డి,మాజీ సర్పంచులు కోలా అశోక్ యాదవ్,రామిడి వెంకట్ రెడ్డి,పుల్లగుల్ల శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి కూర్రం రాము,నాయకులు బోడ జంగయ్య,బోడ శ్రీనివాస్,కృష్ణ యాదవ్,శివ లింగాల,శ్రీనివాస్ గౌడ్,బండారి మధు, నాగార్జున,పొట్ట ఆంజనేయులు,రామిడి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ నాయకులు,ప్రజా ప్రతినిధులు,యువత తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నా:ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్10:ఏ ఆపద వచ్చిన నేనున్నా అంటూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇచ్చారు.ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించారని ఆదివారం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ నుండి 6 వేల పైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేస్తూ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా కృతజ్ఞత సభ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని తనను మీ కుటుంబంలో ఒకనిగా అనుకొని కష్టపడి పని చేశారని మీ అందరికీ ఋణపడి ఉంటానని పేరు పేరున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.మీకు ఏ అవసరం వచ్చినా పిల్లల చదువుల విషయంలో ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడే వారికీ,పెద్దల ఆరోగ్య విషయంలో,యువత ఉద్యోగ విషయంలో, వ్యాపారాలకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా మీకు తోడుగా ఉండి,మీ కష్టాల్లో భాగస్వామిని అవుతానని అన్నారు.అలాగే మన పార్టీ అధినేత గౌరవ కేసీఆర్ ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరు తమ తమ పూజల్లో, ప్రార్థనలో,నమాజ్ లో గుర్తు చేసుకోవాలని అభ్యర్థించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రాలేదని ఎవరు అధైర్యపడద్దని కార్యకర్తలందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఏ పని ఉన్నా నా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని మీ అందరి భద్రత,నా భాధ్యత అని చెప్పుకొచ్చారు.అనంతరం కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ టికెట్ అనౌన్స్మెంట్ అయిన రోజు నుండి పోలింగ్ తేదీ వరకు విశ్రాంతి లేకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించక మునుపే మన డివిజన్ కోసం 30 సంవత్సరాల పైగా పరిష్కారం కానీ రైల్వే జోన్ ఓపెన్ జోన్ లలో ఉన్నటువంటి డైమండ్స్ కాలనీ,న్యూ నరసింహ కాలనీ,తిరుమల నగర్ ఎక్స్టెన్షన్ కాలనీలను రెసిడెన్షియల్ గా మార్పు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడానికి కృషి ఎంతో ఉందని గుర్తు చేశారు. ఆ కాలనీల వాసులు ఇల్లు కట్టుకోవాలన్న పర్మిషన్లు రాక బ్యాంకు రుణాలు రాక,పిల్లల పెళ్లిళ్లకు అవసరమై అమ్ముకుందామంటే కూడా అనేక ఇబ్బందులు కష్టాలు ఎదుర్కొంటూ ఉండేవారు ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ఎమ్మెల్యే బండారి పుణ్యమా మూడు కాలనీలకు మహర్దశ మొదలైందని అన్నారు. రాబోయే కాలంలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే నాయకత్వంలో ముందుకు సాగుతామని తెలియజేశారు. అనంతరం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల అధ్యక్షులు వివిధ కుల సంఘాల అధ్యక్షులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య,డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్,సెక్రటరీ మధు ముదిరాజ్ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గం,డివిజన్ నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## అన్నీ ఉచితం ! అంతా ఉచితం 45 ఏళ్ళదాకా నిరుద్యోగ భృతి

## 45 ఏళ్ళనుండి వృద్ధాప్య పెన్షను....ఇక జీవితంలో లేదు టెన్షన్....

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....ఆకలేస్తే అన్నపూర్ణ క్యాంటిన్,రోగమొస్తే ఆరోగ్యశ్రీ కార్డు,నిద్దరొస్తే సర్కారిచ్చిన ఇల్లు,చుట్టాలొస్తే రూపాయికిలోసన్నబియ్యపువిందు,పండగొస్తే 2 గ్యాస్ సిలిండర్లు,పండుగ కానుకగా ఒక సంచిలో 5 ఐటమ్స్.అంతా బాగానే ఉన్నది !భూతల స్వర్గం భారతదేశం !కానీ....అన్నపూర్ణ క్యాంటిన్ లో వంట ఎవరు చేస్తారు ? ఎందుకు చేస్తారు ?రోగానికి మందిచ్చి సేవచేయటానికి ఎవరుముందుకొస్తారు ?ఇంటినిర్మాణానికి రాళ్ళెత్తే కూలీవస్తాడా ?వ్యవస్థ ,సమాజం ఛిన్నాభిన్నం కాదా ! అసలు మన నాయకులు ఎందుకు ఇలా ప్రవర్తిస్తూ, మనలోని ఆత్మ గౌరవాన్ని నాశనం చేస్తున్నారు.5 రూపాయల భోజనం ప్రజలు అడిగారా?పండుగలకు బహుమతి అడిగారా?లేదు ....నాణ్యమైన జీవితం కావాలని అడిగారు.రోడ్లు అడిగారు, కరెంటు,నీరు,విద్య , వైద్యం,ఉద్యోగ కల్పన అడిగారు. కానీ....అవి కాకుండా ఇదేమి విచిత్రం.అసలు మనం ఎటు పోతున్నాం.అసలు సంఘర్షణ లేని జీవితం ఒక జీవితమేనా ?.ఒక గొంగళిపురుగు సీతాకోకచిలుకగా మారాలంటే "సంఘర్షణ"ఒక లాల్ బహదూర్ శాస్త్రి ఒక ప్రధాని పీఠం దాకా రావాలంటే "సంఘర్షణ "తన కలలు పండించుకోవడానికి ఒక "కలామ్ " పడ్డది "సంఘర్షణ "మనిషి ఎదగాలంటే కావాల్సింది సంఘర్షణ!ఇప్పటికే ప్రతి రంగం లోను పని చేసేవారు లేక కుదేలయిపోయింది !వ్యవసాయానికి కూలీలేడు కొట్లోకి గుమాస్తా దొరకడు !పనికి రమ్మంటే ఒక్కడూ రాడు ! వచ్చినా సరిగా పని చేయడు.మనిషిని పనికి పురికొల్పేది అతని ఆకలే ! ఆకలి తీర్చాలి ! కానీ ఉచితంగా కాదు ! అది తీరేమార్గం చూపించాలి !చైనా లో ఒక సామెత. ఆకలితో ఉన్నవాడికి చేపలు ఇవ్వకండి, చేపలు పట్టడం నేర్పండి.అతనికి ఎప్పుడు ఆకలేసిన, ఆకలి తీరుతుంది. అంతే గాని అన్ని ఉచితంగా ఇస్తాను. ఏమిటిది ???ఎవరికి ఉచితమివ్వాలి?పని చేసుకోలేని వారికి ,వృద్ధులకు ,అనాధలకు అభాగ్యులకు.వారికి చేయూతనిచ్చే వ్యవస్థ ను రూపొందించండి.అందరికీ అన్నీ ఉచితం అని సోమరిపోతులను తయారుచేయవద్దు !పనిచేయని వాడికీ, పని చేసే వాడికీ కూడా ప్రభుత్వమే అన్నీ సమకూరుస్తే, చివరకి పని చేసే వాడు కూడా పని చేయడం మానేస్తాడు. వ్యవస్థ ఛిన్నాభిన్నం అవుతుంది,ఒకప్పటి రష్యా పరిస్థితి ఇంతే కదా! ఆలోచించండి.



## అడ్డ గూడూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

## చౌగోన్ సత్యం మంజుల గౌడ్ ముద్దుల మనవడు

### పుట్టినరోజు వేడుకలకు హాజరైన జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య

అడ్డగూడూర్ డిసెంబర్ 10( వార్త మిర్రర్ న్యూస్)అడ్డగుడూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం మంజుల గౌడ్ ముద్దుల మనువడు అక్కి వర్ధన్ గౌడ్ మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొని అక్కి బాబును నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించిన అడ్డగుడూర్ మండల జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య వారితో పాటు కార్యక్రమంలో పాల్గొని అక్కి బాబు ని ఆశీర్వదించి న చిర్రాగూడూర్ సర్పంచ్ కమ్మంపాటి పరమేష్ గౌడ్ అడ్డగుడూర్ మండల బి ఆర్ ఎస్ యువ నాయకులు బాలెంల నరేందర్ నాయకులు మల్లేష్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం భువనగిరి దైవంగా కొలిచే ఎల్లమ్మ ని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆశీర్వాదం తీసుకున్న అడ్డగుడూర్ జడ్పీటీసీ శ్రీరాములజ్యోతి అయోధ్య వారితో పాటు అడ్డగుడూర్ మండల బి ఆర్ ఎస్ యువ నాయకులు బాలెంల నరేందర్ తదితరులు ప్రముఖులు పాల్గొన్నారు..



## కాలనీ సంక్షేమ సంఘం మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

నాగారం,వార్తమిర్రర్,డిసెంబర్10:కాలనీ సంక్షేమ సంఘాలు మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని గోపీకృష్ణ కాలనీ నూతన పాలకవర్గం అభినందన సభలో ఆయన పాల్గొన్నారు.కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా శ్రీ శ్రీనివాస చారి, కార్యదర్శిగా శ్రీధర్,కోశాధికారిగా నర్సింగ్ రావును ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.చైర్మన్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ రోడ్లు,డ్రైనేజీ, విద్యుత్,మంచినీటి సదుపాయాలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో మేలు చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,స్థానిక నాయకులు అన్నం రాజు సురేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఈదుల లింగంపేట గ్రామంలో అయ్యప్ప జాతర

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, డిసెంబర్ 10:జగిత్యాల జిల్లా భీమవరం మండలంలోని ఈదుల లింగంపేట గ్రామంలో ఈరోజు అయ్యప్ప జాతర జరిగింది. 1998 సంవత్సరంలో ఈ ఈదుల లింగంపేట గ్రామ చుట్టూ ప్రక్క గ్రామాలలో అయ్యప్ప దీక్ష తీసుకునే స్వాముల వారి సంఖ్య ఎక్కువగా ఉండేది. అందుకని చెప్పి ఈ గ్రామంలో మరియు చుట్టుపక్క గ్రామాలలో అయ్యప్ప గుడి ఎక్కడా లేదు అందుకని చెప్పి ఈదుల లింగంపేట గ్రామంలోని అయ్యప్ప స్వాములు మరియు గ్రామ ప్రజలు కలసి చందాల సహాయంతో 1998 సంవత్సరంలో ఈ యొక్క అయ్యప్ప గుడిని కట్టడం ప్రారంభించారు .అందులో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన గ్రామంలోని అయ్యప్ప స్వాములు పడిపూజ , మండల పూజ చేసి స్వామివారిని దర్శించడానికి వచ్చిన గ్రామ ప్రజలకు మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వర్తిస్తారు.



## 108 హోమగుండాలతో శ్రీ గండబేరుండ లక్ష్మీ నృసింహ యాగం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 10.కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల అష్టలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ గండబేరుండ లక్ష్మీనృసింహ యాగాన్ని 108 హోమగుండాలతో హోమ కార్యక్రమాన్ని గోవర్ధనగిరి నర్సింహచార్యులు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు ఇందులో భాగంగా ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం మహా కుంభారాధన శ్రీ గండబేరుండ లక్ష్మీనృసింహ యాగాన్ని 108 హోమగుండాలతో హోమం చేపట్టారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని ఇలాగే నిర్వహిస్తామని భక్తులు కూడా ఇదే విధంగా సహకరించాలని కోరారు అనంతరం హోమ కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల కోసం అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కావున భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి శ్రీ గండబేరుండ లక్ష్మి నృసింహ స్వామి శ్రీ అష్టలక్ష్మి సమేత లక్ష్మీనారాయణ స్వామి కృపకు పాత్రులయ్యారని తెలిపారు అనంతరం హోమంలో కూర్చున్న ఆర్డిఓ రాజేశ్వర్ మాట్లాడుతూ ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు కూడా చేపట్టాలని కోరారు ఈకార్యక్రమంలో నర్సింహ చార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు అనంత ఆచార్యులు సుగుణాకరాచార్యులు సంపత్ కుమార్ ఆచార్యులు రమణాచార్యులు అజయ్ కుమారాచార్యులు కృష్ణ కాంతాచార్యులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీనివాస్ మర్రిపెల్లి రంగాచార్యులు ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ ఆర్డిఓ రాజేశ్వర్ ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ వెంకటేశ్వర్ రావు చిలుక గంగాధర్ చౌటుకూరు అంజయ్య గౌడ్ పురుషోత్తం సతీష్ గంగాధర్ చందు శ్రీనివాస్ వెంకట్రాములు మహేష్ మధు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు




## సందడిగా స్కూల్ డే అభినయ - ఎలాన్ వైటల్ ఈవెంట్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న పాఠశాల దినోత్సవం వేడుక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 10... జాన్సన్ గ్రామర్ స్కూల్, ఐసిఎస్ఈ పాఠశాల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.స్కూల్ పూర్వ విద్యార్థి డా.శరత్ చంద్ర ఐఏఎస్ మణిపూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాన్సోనైట్‌లు మరియు సోదరభావం ఎంత గొప్ప కార్యక్రమాలని కొనియాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని స్కూలుకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఈవెంట్ కళాత్మకత, సాంస్కృతిక ఆనందోత్సాహాలకు సాక్ష్యంగా నిలిచింది. ప్రసాద్స్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమం 'వెల్‌కమ్ డ్యాన్స్'తో ఎంతో ఆకట్టుకుంది. 'వెస్ట్రన్ ఫ్యూజన్' శ్రావ్యమైన స్వరాలతో వేదిక ప్రతిధ్వనించింది. 'తల్లిదండ్రులకు నివాళి', గంభీరమైన 'భారత వైభవం', 'వసుధైవ కుటుంబం' యొక్క సార్వత్రిక తత్వాన్ని స్వీకరించడం, 'ఫైవ్ ఎలిమెంట్స్'లోకి పీక్ చేయడం ప్రేక్షకులపై గొప్ప ప్రభావాన్ని మిగిల్చాయి. ది టీన్స్ టైమ్ స్కిట్, హాంటెడ్ హస్టిల్, గ్లోబల్ గ్రూవ్' వోయిలా, సర్గం, టాక్టికల్ టాంగో, హూప్లా, మైమ్ ప్రతి ఒక్కరినీ ఎమోషన్స్ మరియు విజువల్ డిలైట్‌తో కూడిన రోలర్ కోస్టర్‌లోకి తీసుకెళ్లాయి. గొప్ప పరాకాష్ట, 'దశావతారం' అక్షర బైండింగ్. సాయంత్రం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమైన గౌరవనీయమైన జాతీయ గీతంతో ఈ వేడుక ముగిసింది.



## సేవా రత్న అవార్డులు అందుకున్న శంకర్‌పల్లి వాసులు

శంకర్‌పల్లి: డిసెంబర్ 10: ( వార్త మిర్రర్ న్యూస్): డిసెంబరు 10న ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమం హైదరాబాదులో ఆదివారం ఘనంగా జరిగింది. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి నాయకులు, స్పోకేస్ పర్సన్ ఏఎస్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్, అండ్ సోషల్ సర్వీస్ కేటగిరిలో శంకర్‌పల్లి, నవాబుపేట మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు, జర్నలిస్టులకు సేవరత్న అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం, వారి చదువు కోసం, వారి చదువులకు ఉపయోగపడే విద్యాసామగ్రిని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో, దాతల సహకారంతో, మరియు తన నెలవారి జీతంలో కొంత భాగాన్ని సమాజ సేవ కోసం కేటాయించి తమ సమయాన్ని, టాలెంట్, ట్రెజరీ అందిస్తూ విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా నిరంతర విద్య కోసం కృషి చేసినందుకు గాను సమాజంలోని మహిళలకు, యువతకు స్వయం ఉపాధిని కల్పించడానికి తన వంతు సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను గుర్తింపుగా అవార్డును అందుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ అవార్డులు మా బాధ్యతలను మరింత పెంచిందని నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతామని తెలియజేశారు. సంస్థలో కొత్తగా చేరిన వారికి గుర్తింపు కార్డులను విక్రమ్, తలారి రాము, వెంకటయ్య, రాఘవేందర్ గౌడ్, జై తివారి, పరమేష్ లకు అందజేశారు.అవార్డులు అందుకున్న వారిలో ఉపాధ్యాయులు పద్మజా రెడ్డి (ఎల్వర్తి ప్రభుత్వ పాఠశాల), తాహెర్ అలీ (మహారాజ్ పేట, ప్రధానోపాధ్యాయులు), మర్పల్లి అశోక్ (కొండకల్, ఉపాధ్యాయులు), ఆనంద్ (రేవతి స్కూల్ టీచర్), ఖాజాబీ (గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ టీచర్), పాండురంగం (నవాబుపేట మండల జర్నలిస్ట్), మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి (శంకర్‌పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు), కుమార్ గౌడ్ (మోకిల, సామాజిక కార్యకర్త), రాజేష్ గౌడ్ (శంకర్‌పల్లి మున్సిపల్ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ చైర్మన్) ఉన్నారు. కార్యక్రమంలో డా. విజయ్ కుమార్ పటేల్, నేషనల్ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ ఛైర్మెన్ డా. గంప హన్మ గౌడ్, తెలంగాణా రాష్ట్ర ఛైర్మెన్ డా. నోముల సంపత్ గౌడ్, జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, రాష్ట్ర మహిళా విభాగం ఛైర్మెన్ రాజేశ్వరి, అంబడిపూడి మారుతి, పోలీస్ వ్యూ క్రైమ్ బ్యూరో చీఫ్ అమీర్ హుస్సేన్, హైదరాబాద్ ఛైర్మెన్ సతీష్ కుమార్ వివిధ జిల్లాల హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు లెక్కించలేక మొరాయిస్తున్న మెషీన్లు



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి.ఒడిశాలో కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహుకు చెందిన నగదును చూసి ఐటీ అధికారులు షాక్ అవుతున్నారు. నిన్నటివరకు మొత్తం రూ.290 కోట్ల డబ్బు దొరికిందని, తమ శాఖ దాడుల్లో ఒకేసారి ఇంత మొత్తం పట్టుబడటం ఇదే తొలిసారని ఐటీ అధికారులు తెలిపారు. అయితే ఈ డబ్బుల కట్టలు లెక్కించేందుకు తీసుకొచ్చిన కౌంటింగ్ మెషీన్లు మొరాయిస్తున్నాయని చెబుతున్నారు. బ్రేక్ లేకుండా లెక్కించడంతో పని చేయట్లేదంటున్నారు.

## మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సాయం

### ఉచిత బస్సు ప్రయాణం మహిళల్లో ఆనందం



వార్త మిర్రర్ :జగిత్యాలజిల్లా ప్రతినిధి : డిసెంబర్ 10:తెలంగాణా లో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను గుర్తించి పలు పథకాలను తీసుకువచ్చిన పథకాలు మధ్య తరగతి కుటుంబాలకు ఎంతగానో తోడ్పాటు అందిస్తాయని పలువురు మహిళలు అభిప్రాయం వ్యక్తం చేశారుఅందులో ఉచిత బస్సు ప్రయాణం మధ్య తరగతి కుటుంబాల మహిళలకు ఆర్థిక భరోసా ఇస్తుందన్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన రెండు రోజులకే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుట్టినరోజు సందర్బంగా మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కార్యక్రమం చేపట్టి సోదరీమణుల హృదయాల్లో చిర స్థాయిలో స్థానం సంపాదించారని మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మహిళలు పుట్టింటికి ఉచిత ప్రయాణం మూలంగా ఎలాంటి డబ్బులు లేకుండా సంతోషంగా వెళ్లి రావొచ్చని పేర్కొంటున్నారు పాఠశాల బాలికలు, కాలేజీ విద్యార్థినిలకు,మహిళలు, మహిళా ఉద్యోగులకు దీని వల్ల ఉచితంగా ప్రయాణం చేయడం ఆర్థికంగా లబపడుతామని మహిళలు, ఉద్యోగులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారుమధ్యతరగతి కుటుంబాల మహిళలకు పెద్ద భరోసాఎన్న%శీ% మంజుల గృహిణి,జగిత్యాలజితెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికాంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెయజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా ఈ ఉచిత బస్ పథకం ద్వారా మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం కలిగించింది. సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ప్రభుత్వం తన బాధ్యతగా పథకం నిర్వహించినందుకు సీఎం కు నా యొక్క ధన్యవాదాలు. ఈ సందర్భంగా మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు.నాకు కూడా చాలా సంతోషంగా ఉంది.ఉద్యోగులకు ఎంతో ఊరటహ్యాపీగా బస్సులో వెళ్లొచ్చుమాదేశి శిరీష ఉద్యోగిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల మహిళా ఉద్యోగులకు ఎంతో ఆర్థిక ఊరట లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల మా పుట్టింటికి ఇకనుండి డబ్బులు లేకుండానే వెళ్లి రావచ్చునేను బస్సులోనే ఈరోజు విధులకు వెళ్లి వచ్చాను కండక్టర్ టికెట్ కు డబ్బులు అడుగకుంటా జీరో టికెట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందిపెళ్ళైన మహిళలు పుట్టింటికి ఉచితంగా హ్యాపీగా వెళ్లొచ్చుకాలేజీ స్టూడెంట్స్ ఉద్యోగుల కుచాలాఆనం దపడుతు న్నాంప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలువుతున్నాను



## జగిత్యాలలో బాలుడి కిడ్నాప్ కు యత్నం పట్టుకుని దేహశుద్ధి చేసిన స్థానికులు

### పోలీసుల అదుపులో నిందితుడు

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా :డిసెంబర్ 10: జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ కు చెందిన కొక్కుల గోపి శైలజ దంపతుల కుమారుడు రాజు 12 అనే బాలుడిని అలీ అనే వ్యక్తి ఆదివారం కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించాడు బాలుడు రాజుకు మతిస్థిమితం ఉండదని కుటుంబ సభ్యులు తెలిపారు రాజు ఇంటి బయట గాలిపటాలు ఎగురవేస్తుండగా అలీ అక్కడికి వచ్చి మాయమాటలు చెప్పి కొత్త బస్ స్టాండ్ వరకు తీసుకువెళ్లాడు అక్కడే ఉన్న రాజు తోటి పిల్లలు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా బస్ స్టాండ్ కు వెళ్లి బస్ ఎక్కడానికి ప్రయత్నిస్తున్న అలీని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు అయితే పట్టపగలే బాలుడి కిడ్నాప్ యత్నం పట్టణంలో చర్చానీయంశంగా మారింది




## కాంగ్రెస్ పార్టీ మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం

భీమదేవరపల్లి: వార్త మీరు ప్రతినిధి 10 డిసెంబర్భీమదేవరపల్లి: కాంగ్రెస్ పార్టీ మహిళలకు బస్సు ప్రయాణం ప్రారంభించిన నేపథ్యంలో ఆటో యూనియన్ సంఘాలు నిరసన తెలిపిన సందర్భంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ ఆటో డ్రైవర్ల బాధలు గుర్చి చర్చిస్తామని వారి సమస్యలను పరిగణలోకి తీసుకుంటామని అన్నారు అలాగే గత ప్రభుత్వం ఆర్టీసీ వీలిన ప్రక్రియలో ఆస్తులు వేరువేరుగా పెట్టారని ఆర్టీసీ నిర్వీర్యం కాకుండా కాపాడుకుంటామని రద్దయిన ఆర్టీసీ సంఘాలను కూడా చర్చలకు ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు



## కొత్త కురుమ మంగమ్మకు శుభాకాంక్షలు వెల్లువ

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 21వ వార్డు కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపొందడంతో తుర్క యంజాల్ పరిధిలోని కట్టమైసమ్మ ఆలయ ప్రాంగణంలో తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త శివ కుమార్, గుడ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణకై చలో ఢిల్లీని విజయవంతం చేయండి టి మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు దుబ్బయ్య

జగిత్యాల, డిసెంబర్ 10: ఎస్సి వర్గీకరణ సాధనకై ఈ నెల 18 19 తేదీలలో చేపట్టిన చలో ఢిల్లీని విజయవంతం చేయాలని తెలంగాణ మాదిగ జేఏసీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మేడపట్ల దుబ్బయ్య పిలుపునిచ్చారు ఆదివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో దుబ్బయ్య ప్రకటన విడుదల చేశారు ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలనే డిమాండ్ తో తెలంగాణ తొలి ఎస్సి కార్పొరేషన్ మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి రవి పిలుపుతో ఈ నెల 1819 చలో ఢిల్లీకి పిలుపునిచ్చారని మాదిగ సోదరులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్ష మహాధర్నా కార్యక్రమాలుంటాయని దుబ్బయ్య పేర్కొన్నారు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సి వర్గీకరణకు చట్ట బద్ధత కల్పిస్తామని ప్రధాని మోడీ ప్రకటించి 9 ఏండ్లు గడుస్తున్నాయన్నారు తిరిగి మోడీ కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నాడని మాదిగ సోదరులు విద్యావంతులు యువత మేధావులు ప్రజాప్రతినిధులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మేడపట్ల దుబ్బయ్య పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు గాలిపల్లి అభి కొలిపాక చందు తోట నందు సువాన్ ప్రేమ్ సాగర్ జశ్వంత్ విగ్నేష్ రాజ్ , గణేష్, క్రిష్ణ తదితరులు ఉన్నారు



## ఘనంగా నిర్వహించిన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు

నవాబు పెట్ వార్త మిర్రర్ నవంబర్10ప్రపంచం మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నేషనల్ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నోముల సంతోష్ గౌడ్ మరియు ప్రముఖ స్పోక్స్ పర్సన్ రావు గారిచే హైదరాబాద్ లోని రీగల్ హోటల్లో చేవెళ్ల నియేజకవర్గ సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మన్ గా తలారి రాములు ను నేషనల్ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడైనా మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే తక్షణమే కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రతి ఒక్కరు మానవ హక్కులను కాపాడాలని ఎవ్వరైనా తమకు పిర్యాదు చేస్తే దానికి కావలిసిన ఆధారాలు ఉంటే వాళ్ల తరుపు నుండి మేము పోరాడతామని అన్నారు.



## వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యేను కలిసిన యువకులు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, డిసెంబర్10:వేములవాడ నియోజకవర్గానికి నూతనంగా ఎమ్మెల్యేగా గెలిచిన అదే శ్రీనును భీమవరం మరియు మనే గూడెం గ్రామానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ యువకులు ఎమ్మెల్యేను తన నివాసములో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, ఉమ్మడి రవి, బొమ్మన ప్రశాంత్, చెక్కపల్లి సంజీవ్ ,కల్లెడ వినయ్, జంగం నరహరి, తేలు భూమేష్, ఆర నితిన్ ,బొమ్మ వేణు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొప్పెర శ్రీనివాస్ ముదిరాజ్ మృతి బాధాకరం

## అంతిమ యాత్రలో పాల్గొని, పాడే మోసిన సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి



చింతపల్లి, వార్తమిర్రర్ డిసెంబర్ 10చింతపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కొప్పెర శ్రీనివాస్ ముదిరాజ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని, ఆదివారం కొప్పెర శ్రీనివాస్ ముదిరాజ్ అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోసి కన్నీరు మున్నీరైన చింతపల్లి సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొనేవారని గ్రామ ప్రజలందరూ ఆయన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారని,గ్రామంలోని ప్రజలందరితో కలిసి మెలిసి ఉండే వారని ప్రజలందరిలో కలుపుగోరుగా మెదిలేవారని ఆయన అన్నారు. చింతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా కొప్పెర శ్రీనివాస్ ముదిరాజ్ కుటుంబాన్ని ఆదుకుంటామని, స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి అన్నారు.కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ అంతిమయాత్రలో చింతపల్లి మండల కేంద్రానికి చెందిన పలువురు సీనియర్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, శ్రీనివాస్ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, మరుభూమి వరకు వచ్చి దహనం అయ్యేవరకు ఉండి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.



## మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కి ఘనస్వాగతం పలికిన బెజ్జంకి మండల కాంగ్రేస్ పార్టీ శ్రేణులు నాయకులు మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు

### నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారు.....అభివృద్ధి చేసి చూపిస్తా...మానకొండూర్ నియోజకవర్గ ప్రజలకు నేను సైనికుడిని

### మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10తెలంగాణ అసెంబ్లీలో మానకొండూర్ ఎం.ఎల్.ఏ గా ప్రమాణస్వీకారం చేసి నేడు నియోజకవర్గంలో అడుగుపెట్టిన డా.కవ్వంపల్లి సత్యనారాయణ కి బెజ్జంకి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల నాయకులు, మండలాల కార్యకర్తలు భారీ ఎత్తున బెజ్జంకి క్రాస్ రోడ్డులో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికి పూల దండలు, పార్టీ కండువాలతో సన్మానించారు.పార్టీని భుజాన వేసుకుని రాత్రిపగలు కష్టపడి, కళ్ళలో ఒత్తులువేసుకుని, ప్రజల్లో పార్టీని,నా యొక్క సహాయ సహకారాలు, సేవల గూర్చి ప్రజల్లోకి తీసుకెళ్లి భారీ మెజారిటీతో గెలిపించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఆలింగనం చేసుకుని సంతోషాన్ని వ్యక్తపరిచారు..ఈ స్వాగత ఉత్సవంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మానాల రవి, దోనే వెంకటేశ్వర రావు, చెప్యాల శ్రీనివాస్, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, మైల ప్రభాకర్, రొడ్డ మల్లేశం, చెలుకల నరేందర్ రెడ్డి, శనాగొండ శరత్, మానాల సాయిబాబు, సీపీఐ నాయకులు సంగేమ్ మధు, బోనగరి రూపేస్,మెట్ట నాగరాజు,గూడేల్లి శ్రీకాంత్ ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## బొమ్మకంటి అంజనశ్రీ కు నాట్య కళా రత్న జాతీయ అవార్డు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 10తెలుగు వెలుగు సాహితీ వేదిక ( జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ) తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు ఒరిస్సా కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించిన జాతీయ పురస్కారము ఈరోజు విజయవాడలోని బాలోత్సవ్ భవన్ లో నిర్వహించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన బొమ్మ కంటి అంజన శ్రీ కూచిపూడి నాట్య కళా రంగంలో విశిష్ట నాట్య కళా రత్న జాతీయ గౌరవ పురస్కారంతో సత్కరించడమైనది.ఈ కార్యక్రమంలో తమ్మనపల్లి పూర్ణచంద్రచార్యులు రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ శాఖ తెలుగు వెలుగు సాహితి వేదిక, పాలోజు రాజకుమార్ చైర్మన్ తెలుగు వెలుగు సాహితి వేదిక, కటకం రాజేంద్రప్రసాద్ న్యాయ సలహాదారులు తెలుగు వెలుగు సాహితి వేదిక, బొమ్మ కంటి అంజన్న శ్రీ తల్లిదండ్రులు బొమ్మ కంటి నాగరాజు, గౌతమి అలాగే ఆయా రాష్ట్రాలకు సంబంధించిన ప్రముఖులు పాల్గొన్నారు.



## ఉజ్జయిని మహాకాళేశ్వర రూపంలో చందిప్ప మరకత శివలింగం

శంకర్‌పల్లి: డిసెంబర్ 10: (వార్త మిర్రర్ న్యూస్): కార్తీకమాసాన్ని పురస్కరించుకొని శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దం చాణక్యుల కాలం నాటి శతాబ్దాల చరిత్ర గల బ్రహ్మసూత్ర యుక్త శ్రీ మరకత లింగ సోమేశ్వర స్వామి వారి ఆలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం జరిగింది. మరకత శివాలయాన్ని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో భాగంగా లక్ష బిల్వార్చన, లక్ష తులసి అర్చన, కోటి పుష్పార్చన, గణపతి పూజా కార్యక్రమాలు కనుల పండువగా జరిగాయి. ఉజ్జయిని మహాకాళేశ్వరుడి మాదిరిగా బ్రహ్మసూత్ర మరకత శివలింగ అలంకరణ అందరినీ ఆకట్టుకుంది. యజుర్వేద స్మార్త పండితులు, చండీ ఉపాసకులు గురూజీ వేలూరి రామ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్నమోహన్, ఆలయ కమిటీ చైర్మన్ సదానందం గౌడ్, ఆలయ పూజారులు సాయి శివ, ప్రమోద్, మండల, మున్సిపల్ పరిధిలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఐకాన్ ఇన్రా ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కల్లూరి రామచంద్రారెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 10 : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం బీఆర్ ఎస్ మండల నాయకులు బోనంకురా మల్లేష్ (మాల్యాల గ్రామ వాసి) సోదరులు సుదర్శన్ ఐకాన్ ఇన్రా ప్రాజెక్టు( నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి.



## మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డికి శుభాకాంక్షలు: ఓబిసి మండల అధ్యక్షులు ఉప్పలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 10 : ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజా సమస్యల పట్ల పరితపిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన భూమిక పోషించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజా అభిమానంతో అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలవడం ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, మాజీ అధ్యక్షురాలు తెలంగాణ తల్లి సోనియా గాంధీల ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్యల నాయకత్వంలో ఆలేరు నియోజక వర్గం మరియు ఆత్మకూరు(ఎం) మండలం నందు మరింత అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నాము అని ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెసు పార్టీ, ఆత్మకూరు(ఎం)మండల ఓబీసీ అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్ అన్నారు.



## కామ్రేడ్ మేడి పోషయ్య మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు "నివాళులుర్పిస్తున్న సిపిఐ నాయకులు"

ఆత్మకూర్(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 10 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన వికలాంగుల హక్కుల పోరాట సమితి గ్రామ అధ్యక్షులు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మేడి పోషయ్య అనారోగ్య కారణంగా మృతి చెందారు. సిపిఐ పార్టీ మండల నాయకులు వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ మండల అధ్యక్షులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ చిన్ననాటి నుండి సిపిఐ పార్టీ అంటే మక్కువ పార్టీ కార్యక్రమలలో చురుకుగా పాల్గొని విజయంతం చేసేది. ఎర్రజెండాని తన గుండెల్లో దాచుకునే కారుడుకట్టిన కమ్యూనిస్టు కార్యకర్త మనమధ్యలో లేకపోవడం చాలా బాధాకరం. అమారుడైన నువ్వు మా పేదోళ్ల గుండెల్లో ఉంటావని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జెల్ది రాములు, పల్లెర్ల గ్రామ కార్యదర్శి అంబోజు రాములు, లింగారెడ్డి, నర్సయ్య, కంబాలపల్లి కిష్టయ్య, ఐలయ్య, బండి మల్లయ్య, నర్సయ్య, మల్లయ్య పాల్గొన్నారు.



## మేము చేసిన తప్పు ఏమిటి అంటున్న ఆటో డ్రైవర్లు "ఆటో డ్రైవర్లు పొట్ట కొట్టిన ప్రభుత్వం"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 10 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజు ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ మేము ఏం తప్పు చేశామని ఆటో డ్రైవర్ల పొట్ట మీద కొట్టినారు అని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం అని ప్రవేశపెట్టి ఉద్యోగాలు లేకపోవడంతో ఆటోలు నడుపుకుంటు కుటుంబాలను గడుపుతున్న మాకు మహిళలు ఉచిత ప్రయాణం వలన ఆటోలు ఆటో స్టాండులకే పరిమితమైనవి. ఈ రోజుల్లో మహిళలు బస్సు టికెట్లు కొనలేని దుస్థితితో ఉన్నారా!ఇప్పుడు మా కుటుంబాలను మేము సాధాడం ఏలా?మాకు ఉన్న ఆటోలను మేము ఏమి చెయ్యాలి!మహిళలకు ప్రభుత్వం ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పిస్తున్నందున రాష్ట్రంలో సుమారుగా రెండు లక్షలు ఉన్న ఆటో డ్రైవర్లు మరియు వారి కుటుంబాలు పూట గడవక రోడ్డున పడెపరిస్థితిని ప్రభుత్వం కల్పించింది.ప్రభుత్వ పథకాలు అందరికీ ఉపయోగపడేలాగా ఉండాలి కానీ లక్షల కుటుంబాలు జీవనోపాధి లేకుండా పోయి రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదు.తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు కుటుంబాల గురించి ఆలోచించండి అని ముఖ్యమంత్రికి తమ యొక్క ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## అత్యాచారం నిందితుడిపై కేసు నమోదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 10రాయికల్ పట్టణంలో గత కొంత కాలంగా ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధిస్తూ, నిన్న ఆమెపై అత్యాచారం చేసిన వ్యక్తి సింగు నగేష్, 35- సం.లు రాయికల్ పట్టణం అనునతడిపై కేసు నమోదు చేసినట్టు రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు.



## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

వార్త మిర్రర్ రాయికల్/సారంగాపూర్ ప్రతినిధి డిసెంబర్ 10సారంగాపూర్ మండల సమావేశములో ముందుగా పోతారము గ్రామ పంచాయితీ లో గత 10 సంవత్స రాలు గ గ్రామ ప్రజలకు మంచి నీటి సరఫరా చేసే సామల జెలందరు మృతికి ముందుగా ""సంతాప సభ""లో మౌనం పాటించారు అనంతరం పులి మల్లేశం మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికులు చనిపోతే తక్షణమే దహన సంస్కారాలు కు, 10 వేల రూపాయలు ఇవ్వాలని , రైతు భీమా మాదిరిగానే జీ,పి కార్మికులు చనిపోతే 5 లక్షల భీమాతో పాటు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని జీ,వో, ఇచ్చింది ఈ జీవో వచ్చిన నుండి జిల్లాలో కార్మికులు చనిపోయినారు.కావున భీమా వర్తింప చేయాలని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మరియు 2024 ఫిబ్రవరి ఒకటి తో సర్పంచుల పదవీకాలం ముగియడంతో జిల్లాలోని కార్మికులకు వెంటనే గ్రామ పంచాయితీ ల, వారీగా పెండింగులో ఉన్న వారి వేతనాలు ఇవ్వాలని వేతనాలు ఇవ్వటము అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయీస్ %డ% వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ %డ% రాష్ట్ర కార్యదర్శి పులి మల్లేశం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎవుసం కొండయ్య, ధుబ్బయ్య, శాంతా య్యా, పోసవ్వ, గంగమ్మ, నిర్మల, లక్ష్మి రాజం, రాజయ్య , లచయ్య, చంద్రయ్య, పోచయ్య ,తదితరులు పాల్గొన్నారు.



## కమ్మకులస్థులు ఐక్యంగా ఉంటే అభివృద్ధి... శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపుడి గాంధీ

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ డిసెంబర్ 10... కమ్మకులస్థులు తమ కులానికే కాకుండా పేదలకు కూడా సేవందించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపుడి గాంధీ విజ్ఞప్తి చేశారు. తార్నాక కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో తార్నాక మర్రికృష్ణారెడ్డి హాల్లో కార్తిక మాస వనభోజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే అరికపుడి గాంధీ మాట్లాడుతూ కులస్థులు అభివృద్ధి చెందాలంటే అందరు ఐక్యంగా ఉండాలని, సంఘాల ఏర్పాటుతో పరిచయాలు మరింత పెరుగుతాయన్నారు. అభివృద్ధి కోసం ఒకరికొకరు సంభందాలు ఏర్పరుచుకోవాలని సూచించారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఆకారణంగా చంద్రబాబును జగన్ అరెస్టు చేయించారని ఏపీలో రానున్న ఎన్నికల్లో వారికి జ్ఞానోదయం కల్గించే విదంగా చేయాలని విజ్ఞప్తి చేశారు. అత్మీయ సమ్మేళనాలు గొప్పవేదికలన్నారు. ఈ సందర్భంగా వివిద ప్రాంతాలనుంచి వచ్చిన కమ్మ కులస్థులు, ఇతరులు కార్తిక మాసం వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కొత్తరామారావుతో పాటు పలువురు పాల్గొన్నారు. వివిధ సామాజిక కార్యక్రమాలు చేపట్టిన నాగమల్లేశ్వరిని ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సత్కరించారు.నూతన కార్యవర్గం ఎన్నిక.....తార్నాక కమ్మవారి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వల్లభనేని వీర భద్రయ్య,వైస్ ప్రసిడెంట్ గా మన్నే నాగమల్లేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా కిలారు శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శిగా తలశిల సీతారమయ్య, కోషాదికారిగా కిలారు రమేష్, సభ్యులుగా గొర్రె పాటి జగదీశ్వరరావు, కావూరి నరసింహారావు, అడుసుమిల్లి చిట్టి వీరయ్య, మదల రాధా కృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాచకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవములో పాల్గొన్న ఎంపీపీ గుత్తా ఉమా ఫ్రేమ్చందర్ రెడ్డి



సంస్థాన్ నారాయణపూర్,వార్త మిర్రర్ : నారాయణపూర్ మండల తు%శీ%బాయి తండా,రాచకొండ పరిధిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ గుత్తా ఉమా ఫ్రేమ్చందర్ రెడ్డి హాజరై కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మమదాబాద్ సర్పంచ్ సునీత ప్రముఖ రెడ్డి, రాచప్ప సమితి ప్రధాన కార్యదర్శి సూరపల్లి వెంకటేష్, సాదు వెంకన్న దంపతులు, విడం సాయి కిషోర్ నేత, వివిధ గ్రామాల ప్రజలుతదితరు తదితరులు పాల్గొన్నారు.



## స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యునిగా యాదగిరి సత్తయ్య

మందమర్రి, డిసెంబర్ 10,వార్త మిర్రర్:-దేశ వ్యాప్త బొగ్గు గని కార్మికుల సమస్యలపై చర్చించే అత్యంత ప్రాధాన్యత కలిగిన స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యుడిగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం(బిఎంఎస్)అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య నామినేట్ అయ్యారు. ఆదివారం గోదావరిఖని పట్టణంలోని సిఇఆర్ క్లబ్ లో నిర్వహించిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణ సన్నాక సమావేశంలో బిఎంఎస్ జాతీయ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్,సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి ప్రకటించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి చరిత్రలో స్టాండర్డ్ డైజేషన్ కమిటీలో ఇప్పటి వరకు అవకాశం లేదని, సింగరేణి నుండి యాదగిరి సత్తయ్య మాత్రమే ఉన్నారని తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఉపయోగించుకోవాలని తెలిపారు. సింగరేణి నుండి ఎస్సిఎంకేఎస్ యూనియన్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య కు అత్యధిక ప్రాధాన్యత కల్పించి, స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యుడిగా నియమించడం పట్ల సంఘం కేంద్ర కమిటీ తరపున కొత్తకాపు లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



# శ్రీ పెద్దమ్మ తల్లి ఒడిబియ్యం అన్నదాన కార్యక్రమం

## నక్క వెంకటేష్ రజిత దంపతులు

చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం తంగడిపల్లి లో శ్రీ పెద్దమ్మ తల్లి ఒడిబియ్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన నక్క వెంకటేష్ రజిత దంపతులు శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల అనంతరం నిర్వహించే వడి బియ్యం కార్యక్రమంలో భాగంగా దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి తంగడిపల్లి ముదిరాజు కులస్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించిన నక్క వెంకటేష్ రజిత దంపతులు ఈ కార్యక్రమంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ అధ్యక్షుడు విగ్నేష్ ఉపాధ్యక్షుడు పుల్లయ్య, సలహా కార్యదర్శి శంకరయ్య వెంకటయ్య, శ్రీను, బుచ్చయ్య అంజయ్య, శివ,ఎం శివ ,నక్క కిరణ్ ,శ్రీశైలం ,క్రాంత్ కుమార్, మరియు సభ్యులు పాల్గొన్నారు.,

# అత్యాచారం నిందితుడి పై కేసు నమోదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 10రాయికల్ పట్టణంలో గత కొంత కాలంగా ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధిస్తూ, ఈ నెల 8 న ఆమెపై అత్యాచారం చేసిన రాయికల్ కి చెందిన సింగు నగేష్(35) అనునతడిపై పోక్సో కేసు నమోదు చేశామని రాయికల్ ఎస్ఐ అజయ్ తెలిపారు. అనంతరం, దర్యాప్తు చేపట్టిన జగిత్యాల డీఎస్పీ వెంకటస్వామి నిందితుడిని తేది 10-12-2023 మధ్యాహ్నం అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు.



# కొత్తపల్లి మాణిక్యేశ్వరి మాత ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు

శంకర్‌పల్లి: డిసెంబర్ 10: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్పల్లి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో గల శ్రీ మాణికేశ్వరి మాత ఆలయంలో కార్తీక మాస చివరి ఆదివారం సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొన్నారు. మాణికేశ్వరి మాత ఆలయ కమిటీ కార్యదర్శి డా. శంకర్ మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్య రోజున గాయత్రి మహా యజ్ఞం మరియు ముఖ్యమైన పర్వదినాలలో సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆంజనేయులు, బాల్ లింగం, పాల్గొన్నారు.



# కుషాయిగూడలో వీరశైవుల కార్తీక మాస వనభోజనాలు

కాప్రా,వార్తా మిర్రర్,డిసెంబర్10:సామూహిక కార్యక్రమాల వల్ల మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందజేయడమే కాకుండా మనలో ఐక్యతను పెంపొందించవచ్చని మఠం మహంతయ్య స్వామి అన్నారు.ఆదివారం కుషాయిగూడ వాసవి కన్యకా పరమేశ్వరి శివాలయంలో వీరశైవుల కార్తీక మాస వనభోజన సమారాధన భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా మీర్పేట్ హెచ్ బి కాలనీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ తోపాటు మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,గుండారపు శ్రీనివాస్ రెడ్డి,గోల్లూరి అంజయ్య,కాసం మైపాల్ రెడ్డి,బండారి నీలం రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆగమ సలహా మండలి సభ్యులు(వీరశైవ ఆగమము)మఠం మాంతయ్య స్వామి వారి ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది.శివాభిషేకం,అతిధి సత్కారం, ప్రవచనం,వనభోజన కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజ అధ్యక్షుడు బండే గౌడ, సమాజ సభ్యులు బాలరాజ్,యావపురం విశ్వనాథం,గంగా ఈశ్వరయ్య,జ్ఞానేశ్వర్,రవి, సిద్దేశ్వర్ భీమ్ శంకర్,శంభు లింగం,కత్తి శివానంద్,మాన్కరి శివ,మఠం శివా, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు నిత్యవసరకులు పంపిణీ

మందమర్రి, డిసెంబర్ 10,వార్త మిర్రర్:-పట్టణ మున్సిపాలిటీ పరిధిలోనే ఊరు మందమర్రి గ్రామంలో మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసరకు పంపిణీ చేశారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం, అధ్యక్షులు పెద్ది రాజన్న ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి మల్లన్న ముఖ్య అతిథిగా హాజరై, 22 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీం, రాజన్న లు మాట్లాడితే,ప్రతి నెల మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలను గుర్తించి,వారికి సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు.నేటి కార్యక్రమానికి సహకరించిన పట్టణంలోని పాత బస్టాండ్ కు చెందిన బండ ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎవరైనా సరే దాతలు ముందుకు వచ్చి, సంఘం ఆధ్వర్యంలో పేదవారికి సహాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పెద్ది లక్ష్మణ్,నాగుల దశరథం,అట్టెం భీంసేన్,ఎండీ జాకీర్,ఎండీ ముజాహిద్, పాలమాకుల భీంసేన్, మేసినేని అరుణ్, పల్లె మహేందర్, దేవేందర్, మల్లేష్, భార్గవ్, రాజన్న, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ,మహాలక్ష్మి పథకాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

## బీఆర్ఎస్ పాలనలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని భ్రష్టు పట్టించిన నాయకులు



దేవరకొండ డిసెంబర్ 10 వార్త మిర్రర్ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందుతుంది అని ,రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్యానల్ ఉన్న ఆసుపత్రులలో నిరుపేదలకు పదిలక్షల రూపాయల వరకు కార్పొరేట్ వైద్య సహాయం అందనుంది అని దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం నాడు

దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ బహిరంగ సభలో ప్రకటించారని ఆయన అన్నారు. అన్న మాట ప్రకారం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని అందులోని భాగంగా రెండు పథకాలను తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని, మహాలక్ష్మి పథకాలను ప్రారంభించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే కచ్చితంగా అమలు చేసి తీరుతుందని ప్రజలకు నమ్మకం అని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఈ పథకాన్ని గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని అప్పుడు ఐదు లక్షలు ఉండేదని దానిని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల వరకు పెంచిందని పేద ప్రజలు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ వైద్యులు వచ్చిన ప్రతి పేదవారికి వైద్యం సక్రమంగా అందించాలని ఎవరైనా ప్రజలు వైద్యం అందడం లేదని నా దగ్గరికి వచ్చే ప్రసక్తి తీసుకురాకూడదని వైద్యులకు సూచించారు. త్వరలోనే ఆరోగ్యశ్రీ కార్డులు కూడా అందిస్తామని, రేషన్ కార్డులు కూడా వస్తాయని అన్నారు. అనంతరం దేవరకొండ బస్ స్టాండ్ లో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ బస్సును మహిళలతో కలిసి ప్రారంభించారు. మహిళలతోపాటు, ఎమ్మెల్యే బాలు నాయక్ బస్సులో ప్రయాణం చేశారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్, డాక్టర్ రాములు నాయక్, సిబ్బంది, రాజీవ్ ఆరోగ్యశ్రీ సిబ్బంది, దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, ఎంపీపీ జాను యాదవ్, ధూదిపాల వేణుధ రెడ్డి, కొండ మల్లేపల్లి ఎంపీపీ రేఖా రెడ్డి, పొన్నబోయిన సైదులు, ప్రదీప్, వెంకటయ్య సిరాజ్ ఖాన్, కొర్ర రామ్ సింగ్, జాలే నరసింహారెడ్డి, శ్రీశైలం యాదవ్, ప్రభుత్వ అధికారులు దేవరకొండ, నేరడిగోమ్ము, కొండమల్లేపల్లి ఎంపీడీవోలు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



# సంస్థాన్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్, క్రైమ్ మిర్రర్: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి మొట్టమొదటిగా మునుగోడు నియోజకవర్గంలోని సంస్థాన్ నారాయణపూర్ విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో మహ్మదాబాద్ సర్పంచ్ సునీత ప్రముఖ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, జక్కిడి బాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, వార్డ్ నెంబర్ చెరుకుపల్లి భాస్కర్, భూపతి బలరాం, గోనిగంటి రాజు, ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన దండు మల్కాపురం వార్డ్ మెంబర్- దేప శ్యాంసుందర్ ముదిరాజ్

చౌటుప్పల్, వార్త మిర్రర్:మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు గా ఎన్నికై మొదటిసారిగా చౌటుప్పల్ మండలం లక్కారం క్యాంప్ ఆఫీస్ కి విచ్చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని దండు మల్కాపురం వార్డ్ మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు.



# దేవరకొండలో నియోజకవర్గంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి రిపబ్లికన్ పార్టీ నాయకులు కేతావత్ రమేష్ బాబు

దేవరకొండ డిసెంబర్ 10 వార్త మిర్రర్ ఎన్నికల్లో గెలుపోటములు సహజమని దేవరకొండ నియోజకవర్గం తెలంగాణ రిపబ్లికన్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి డిపాజిట్ దక్కించుకున్నారని అందుకు దేవరకొండ నియోజకవర్గం ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కేతావత్ రమేష్ బాబు తెలిపారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యేగా నేనావత్ బాలునాయక్ గెలుపును హర్షిస్తున్నామని అందుకు కృతజ్ఞత తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. తమ పార్టీ గెలిచి ఉన్నట్లయితే తమ మేనిఫెస్టోను అమలుపరిచి నిరుద్యోగ, రైతు, మహిళా వర్గాలకు సమన్యాయం చేసే వాళ్ళమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తమ పార్టీ నుండి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు ప్రధానమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నానని ఆయన తెలిపారు. దేవరకొండ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇండస్ట్రీస్ తీసుకురావాలని, డిండి ఎస్ఎల్బీసీ ,నక్కల గండి, పెళ్లిపాకల ప్రాజెక్టులను పూర్తి చేయాలని వీటితోపాటు అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ప్రభుత్వ నిర్మించాలని గిరిజన ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ దేవాలయానికి సహకరించాలని గ్రామ గ్రామాన ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని గిరిజనుల నాయకులైన రాములు నాయక్ నేనావత్ బాలునాయక్ బలరాం నాయకులకు మంత్రి పదవులు ఇవ్వాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు .తెలంగాణలో వంటి చేత్తో అధికారంలోకి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరో మారు కృతజ్ఞతలు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రజలు మహిళలు రైతులు తమ పార్టీలో ఎప్పుడైనా చేరవచ్చని ఆయన పార్టీలో చేరాలని కోరారు.



# ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ 2 గ్యారెంటీలను అమలు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 10 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో అధిష్టానం పొందుపరచిన మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం నేపథ్యంలో ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీలను అమల్లోకి తెచ్చింది.1. మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సహాయం రూ.10 లక్షలకు పెంపు ఈ రెండు గ్యారెంటీల అమలులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 2:30 ని లకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ఈ రెండు గ్యారెంటీ పథకాలను అధికారికంగా ప్రభుత్వ లాంఛనాలతో ప్రారంభించారు. మంచాల మండలం వరకు మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించి ఆర్టీసీ బస్సులు తను కూడా మహిళలు,అధికారులతో కలిసి ప్రయాణించడం జరిగింది.ఈకార్యక్రమానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజానీకం, గౌరవ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆర్టీసీ కి సంబంధించిన అధికారులు, హెల్త్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన డాక్టర్లు, ఏఎన్ఎంలు, నర్సులు, అంగన్వాడికి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని రెండు గ్యారెంటీల కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి యోగ పోటీల విజేతలకు బహుమతుల ప్రధాన

మిర్యాలగూడ, డిసెంబర్ 10:-( వార్త మిర్రర్ )మిర్యాలగూడలోని జ్యోతిరావు పూలే గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలలో దామరచర్ల పాఠశాలలో ఎస్జి ఎఫ్ అండర్-19 రాష్ట్ర స్థాయి యోగ పోటీల విజేతలకు బహుమతి ప్రిన్సిపాల్ కే.నర్సింహారెడ్డి ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 18న పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కొల్ కత్తాలో నిర్వహించే జాతీయస్థాయి క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో అండర్-19 ఎస్జిఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి కె.ఇందిర, పరిశీలకులు సతీష్, మాజీ ఎస్జిఎఫ్ కార్యదర్శి కె.నర్సిరెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు యుగేందర్రెడ్డి, కరుణాకర్రెడ్డి, ధర్మేందర్రెడ్డి, సురేందర్రెడ్డి, నాగార్జున, ప్రేమ్ చందు, శాంతి, వివిధ జిల్లాల నుండి విచ్చేసిన కోచ్, మేనేజర్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# జోనల్ స్థాయి చదరంగం పోటీలను విజయవంతం చేయండి

మందమర్రి, డిసెంబర్ 10,వార్త మిర్రర్:-స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో డిసెంబర్ 13న జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వహించు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అండర్-19 బాలబాలికల జోనల్ స్థాయి చదరంగం పోటీలను విజయవంతం చేయాలని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చదరంగం అభివృద్ధి చైర్మన్ ఈగ కనకయ్య,ఆదిలాబాద్ ఎస్జిఎఫ్ కార్యదర్శి బాబురావు లు ఆదివారం ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలోని బురదగూడెం లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో స్విస్ లీగ్ పద్ధతిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఇందులో గెలుపొందిన క్రీడాకారులు డిసెంబర్ 14న రంగారెడ్డి జిల్లాలో నిర్వహించు ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారన్నారు.టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు తమ బోనఫైడ్, ఆధార్,ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు పదో తరగతి మెమో,ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం మెమో నాలుగు కాపీలు,ఎలిజిబుల్ ఫార్మ్ తీసుకొని,డిసెంబర్ 12 లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు ఎస్జిఎఫ్ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి బి బాబురావు సెల్ నెంబర్ 9849922445,ఆటల వివరాలకు చీఫ్ ఆర్బిటర్ అంబాల కల్పన సెల్ నెంబర్ 8978146456 ను సంప్రదించాల్సిందిగా సూచించారు.



## కార్తీకమాస త్రయోదశాన్ని పురస్కరించుకొని సోమప్ప దేవాలయం వరకు పాదయాత్ర

మిర్యాలగూడ, డిసెంబర్ 10:-( వార్త మిర్రర్ కార్తీకమాస త్రయోదశి సందర్భంగా ఆదివారం మిర్యాలగూడ దత్తాత్రేయ భక్తులు సోమప్ప దేవాలయం వరకు పాదయాత్ర న్నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణం గణేష్ మార్కెట్ వినాయక దేవాలయం నుండి సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని సోమారం గ్రామం వరకు సుమారు 15 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అనంతరం పురాతన శివాలయంలో కొలువుదీరిన సోమప్ప స్వామిని దర్శించుకున్నారు. కృష్ణానంద గురుస్వామి ఆశీస్సులతో ప్రతి ఏటా జరిపే పాదయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రచ్చ బాలనర్సయ్య, సత్యనారాయణ, మధు దాతలుగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.



## ప్రజా పాలన అందించిన ఉత్తమ పరిపాలకుడు శ్రీరాముడు

### ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక చిత్తశుద్ధి

### కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ప్రజలపై సుభిక్షంగా ఉంటుంది

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 10(వార్త మిర్రర్):ఆదివారం భద్రాద్రి రాముని దర్శించుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.మంత్రులకు స్వాగతం పలికిన భద్రాద్రి దేవాలయం అధికారులు, అర్చకులు. రామాలయం అంతరాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు.లక్ష్మీ తాయారమ్మ ఆలయంలో మంత్రులకు వేద ఆశీర్వచనం చేసిన వేద పండితులుమంత్రులకు స్వామివారి చిత్రపటం ఇచ్చి ప్రసాదాన్ని అందజేసిన దేవాలయం కార్యనిర్వాహణ అధికారి రమాదేవి. దర్శన అనంతరం మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్కతెలంగాణ ప్రజల ఇష్టాలు, కోరికలకు అనుగునంగా తమ ప్రభుత్వ పాలన ఉంటుందని చెప్పారు.భద్రాద్రి ఆలయం మతసామరస్యానికి ప్రతీకని చెప్పారు.రాములవారి పెళ్ళికి ముస్లిం రాజు తానిషా ప్రభువు ముత్యాల తలంబ్రాలు పంపి మతసామరస్యాన్ని కాపాడుతూ లౌకికవాదాన్ని పెంపొందించారన్నారు.తమ ప్రభుత్వం దేశంలో లౌకికవాదం ఎల్లప్పుడు విలసిల్లాలని కోరుకుంటుందని చెప్పారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని చెప్పారు.ప్రజలకు జవాబుదారీగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని చెప్పారు.ఈ దేశాన్ని రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని రాముల వారిని వేడుకున్నామని చెప్పారు.జిల్లా సమగ్ర అభివృద్ధికి భద్రాద్రి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.



## ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి రాజాపూర్

### మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఘన స్వాగతం

వార్త మిర్రర్ జడ్చర్లతొలిసారి జడ్చర్ల శాసనసభ కు ఎన్నికై జడ్చర్ల జననేత జనంపల్లి అనిరుద్ రెడ్డి ని తొలిసారి పూర్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా రాజాపూర్ మండల కేంద్రంలో రోడ్డు వెంబడి భారీ కటౌట్లతో రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని ఘన స్వాగతం పలికి ఆయనను శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## పద్మనాయక వెలుమా సంక్షేమ మండలి సర్వసభ్య సమావేశం

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, డిసెంబర్10:జగిత్యాల జిల్లా.. జగిత్యాల పట్టణంలో ఆదివారం రోజున పద్మనాయక వెలుమ సంక్షేమ మండలిలలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వివిధ మండలాల నుండి వెలుమ బాంధవులు అందరూ విచ్చేయడం జరిగింది. ఇందులో భాగంగా జగిత్యాల నియోజకవర్గానికి రెండవసారి ఎమ్మెల్యేగా ఎంపికైన మాకునూరి సంజయ్ రావడం జరిగింది. ఇట్టి సమావేశానికి వచ్చిన డాక్టర్ సంజయ్ జగిత్యాల నియోజకవర్గానికి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎంపికైన సందర్భంగా మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన మేనేని తిరుమల్ రావు డాక్టర్ సంజయ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపి శాలువతో సన్మానించాడు.



## ప్రత్యామ్నాయంగా మార్పుకై సిఐటియు ను గెలిపించండి

### ఎస్సీఈయు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్

మందమర్రి, డిసెంబర్ 10,వార్త మిర్రర్:-సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా, మార్పుకై జరుగుతున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో మీ ముందుకు వచ్చిన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) కార్మిక వర్గం ఆదరించి, గెలిపించాలని యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్ కార్మిక వర్గాన్ని కోరారు.ఆదివారం రామకృష్ణాపూర్ యూనియన్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సింగరేణి ఎన్నికల పై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,సిఐటియు గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి కార్మికులకు సొంతింటి కల సాకారం కావాలని సింగరేణి వ్యాప్తంగా పోరు యాత్ర మొదలుపెట్టి, సొంతింటి కలపై కార్మికులకు అవగాహన తీసుకురావడం జరిగిందని వివరించారు.2011 నుండి అలవెన్స్ లపై ఐటి మాఫీ కొరకు పోరాటం చేస్తూ, 30వేల పైచీలకు కార్మికులతో సంతకాల సేకరణ చేసి, ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించి, బిఆర్ఎస్ కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు ఈ అంశాలపై వినతి పత్రాలు ఇచ్చిన, ఏనాడు అసెంబ్లీలో స్పందించలేదని, నేడు కాంగ్రెస్ గెలిచిన ఎమ్మెల్యేలకు సైతం దృష్టికి సొంతింటి కల, అలవెన్సుల పై ఐటి మినహాయింపు విషయాలను తీసుకువెళ్లడం ఫలితంగా చివరకు అన్ని యూనియన్లు, రాజకీయ పార్టీల సైతం ఈ అంశాలపై స్పందించే స్థాయికి తీసుకురావడం జరిగిందన్నారు. గెలిచిన యూనియన్లు స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించకుండా క్వార్టర్ల, డిప్యూటేషన్ల పైరవీలకు పరిమితమై, సమస్యలు పట్టించుకోకపోతే సిఐటియుగా కార్మికుల సమస్యలపై పోరాడుతున్నామని తెలిపారు.గుర్తింపు కార్మిక సంఘంగా ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పార్టీల అనుబంధ సంఘాలు ఉంటే కార్మిక సమస్యలపై యాజమాన్యాన్ని,ప్రభుత్వాన్ని ప్రశ్నించరని,ఇట్టి విషయం టిబిజికెఎస్ వలన కార్మికులకు తెలిసి వచ్చిందని, చివరకు కార్మికులకు శుభ్రమైన నీళ్లు సైతం ఇప్పించలేని స్థితి ఉన్నదన్నారు. ఇంటికిరాయి ఇవ్వకుండా ఉన్న రెండు సంఘాల తీరును ప్రశ్నిస్తూ, యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి, ఇప్పిస్తున్నామని హామీ ఇచ్చారు.కార్మిక సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఈ దఫా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట్ స్వామి,ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు ఐలయ్య, సంజీవ్, వివిధ గనుల పిట్ కార్యదర్శులు జడల ప్రవీణ్,సంకె వెంకటేష్,ఆయిందాల శ్రీనివాస్,మేడి రాజమల్లు,లింగాల రమేష్,నాగవెల్లి శ్రీధర్,కె చైతన్య రెడ్డి,భేతీ భరత్,వేణుగోపాల్,దొంద నవీన్,ఏ రాజ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక హక్కులను కాపాడే ఏఐటీయూసీ ని గెలిపించుకోవాలి

మందమర్రి, డిసెంబర్ 10,వార్త మిర్రర్:-జరగనున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మిక సమస్యలపై పోరాడే, కార్మిక హక్కులను కాపాడే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)ని గెలిపించుకోవాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె వీరభద్రయ్య లు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయం నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, రాబోయే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో యూనియన్ శ్రేణులు యూనియన్ గెలుపు కోసం పట్టుదలతో పని చేసి, గెలిపించుకోవాలని సూచించారు. సింగరేణిలో గతంలో గెలిచిన టిబిజికెఎస్ సర్కారు సంఘంగా నిలిచి, కార్మికుల హక్కులను యాజమాన్యానికి తాకట్టు పెట్టి,సంస్థను ఆర్థికంగా దివాలా తీయించిందని ఆరోపించారు.రానున్న రోజుల్లో టిబిజికెఎస్ కాలగర్భంలో కలువనుందని, కార్మికులలో మనుగడ కోల్పోయిందన్నారు. టిబిజికెఎస్ సంఘం బ్రోకర్ల సంఘంగా మారి, డబ్బుల విషయంలో కొట్టుకొని, కోర్టు మెట్లు ఎక్కి, ఎన్నికలకు పోయిన దుర్మార్గులని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఐఎన్టీయూసి పది సంవత్సరాలు నిద్రపోయి, లేచి,నేడు ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తున్నామని ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతూ,పోటికి వస్తున్నారని, వీరు గతంలో గెలిచి, కార్మికులు తాకట్టు పెట్టిన వారు అని,వీరికి సింగరేణిలో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. సర్కారు సంఘాలు గెలవడం వలన కార్మికులు జరిగిన నష్టాన్ని చూసామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఏరియాలోని కేకే 5గనికి చెందిన పలువురు కార్మికులు యూనియన్ నాయకులు గాండ్ల సంపత్,కంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూనియన్ లో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. యూనియన్ లో చేరిన ఓవర్ మెన్ నాగేశ్వర్ నాయక్, కార్మికులు జెమూల నాయక్, రాంబాబు, రమేష్, కోదండరాం, అజయ్, మంగీలాల్ తదితరులు కలరు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలంద సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్,అన్ని గనుల ఫిట్ కార్యదర్శులు, ఏరియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీలకు అతీతంగా

### ప్రజాదర్బార్ ను ప్రతి మండల కేంద్రంలో నిర్వహించాలి

వార్త మిర్రర్ మోత్కూర్ డిసెంబర్ 10ప్రజల యొక్క సమస్యలను తీర్చడానికి నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా దర్బార్ ను ప్రతి మండలంలో గాని, పల్లెలలో గాని పెట్టినట్లయితే వాటిని పరిష్కరించడానికి సులువుగా ఉంటుందని . అదేవిధంగా సచివాలయంలో ప్రజా దర్బార్ ను నిర్వహించడం వల్ల భారీ జన సందోహం ఏర్పడి తక్కిసలాట ని ఏర్పడే ప్రమాదం ఉంది కావున ప్రజా దర్బార్ ను మండల కేంద్రంలో ఏర్పాటు చేసి అన్ని శాఖల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి. సమాజంలో ఏర్పడినటువంటి సమస్యలలో ప్రధానంగా విద్యారంగంలో ఏర్పడిన సమస్యలు, వైద్యరంగంలో ఏర్పడిన సమస్యలు, భూ రెవెన్యూ దేవదాయ భూములు పరమైన సమస్యలు వంటివి ప్రజా దర్బార్ లో అధికారులను నియమించటం వలన ప్రజల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చునని కోరుతున్నాము.భారతీయ జనతా పార్టీ మోత్కూరు మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్



## టిఎస్ఆర్టిసి బస్టాండ్ లోకి బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం

మందమర్రి, డిసెంబర్ 10,వార్త మిర్రర్:-ఏజెన్సీ ప్రాంతమైన పట్టణ మున్సిపాలిటీ లోని టిఎస్ఆర్టిసి బస్టాండ్ నిర్వహణ, బస్టాండ్ లోకి ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను పట్టణానికి చెందిన ఎన్ఎస్యూఐ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి గంట రాకేష్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్ లో ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రాకేష్ మాట్లాడుతూ,పట్టణం 80వేల జనాభా కలిగి, జిల్లా కేంద్రానికి 14కిలో మీటర్ల దూరంలో ఉండి,జాతీయ రహదారి ని ఆనుకుని ఉందన్నారు. మున్సిపాలిటీ మార్కెట్ ప్రాంతంలో 2ఎకరాల సువిశాలమైన స్థలంలో 4 ఫ్లాట్ ఫాంలతో నిర్మించి ఉన్న బస్టాండ్ నిర్వహణ లేక, బస్సు ల రాక పోకలు లేక, దయ్యాల బంగ్లా ను తలపిస్తుందన్నారు.బస్టాండ్ లో కనీసం విద్యుత్ సౌకర్యం సైతం లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని తెలిపారు. పట్టణ ప్రజలు ఎన్నో రోజులుగా బస్టాండ్ ప్రాంతానికి బస్సు లు వస్తాయని ఎదురు చూడడం తప్ప, బస్సులు వచ్చిన దాఖలాలు లేవన్నారు.గతంలో బస్టాండ్ సంబంధించిన విషయాలను ఆర్టీసీ ఎండి సజ్జనార్ కు ట్విట్టర్ వేదికగా తెలపడం జరిగిందన్నారు.దానికి స్పందించిన ఆయన మంచిర్యాల్ డిపో మేనేజర్ ఏదుల మల్లేషయ్య కు ఆదేశాలు జారీ చేయడంతో డిపో మేనేజర్ మల్లేశయ్య అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత లు బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికుల, పట్టణ ప్రజలు సమావేశం నిర్వహించారు. అనంతరం తన పరిధిలో ఉన్న అన్ని విషయాలను త్వరగా పూర్తి చేస్తానని తెలిపి 2 సంవత్సరాలు గడిచినా ఎక్కడి పనులు అక్కడే బస్టాండ్ ప్రాంగణం ఉందని తెలిపారు. నాటి సదస్సులో పట్టణ ప్రజలు డిపో మేనేజర్ కు కొన్ని సూచనలు చేశారు. బస్టాండ్ ప్రాంగణంలో దుకాణ సముదాయాలు నిర్మించి, అద్దెకు ఇస్తే ఆర్టీసీకి ఆదాయం తో పాటు బస్టాండ్ ప్రాంత అభివృద్ధి చెందుతుందని సూచించారు. కానీ నేటికీ ఆ విషయ ప్రస్తావన లేదని,అదేవిధంగా రోజు వారి బస్సులు సంఖ్య పెంచి, గోదావరిఖని నుండి బెల్లంపల్లి, ఆసిఫాబాద్ నుండి వచ్చే ప్రతి బస్సు వయా మందమర్రి నుండి వెళ్లే లాగా చర్యలు చేపడతామని చెప్పిన మంచిర్యాల డిపో మేనేజర్ మాటలు నేటికీ అమలులోకి రాలేదన్నారు.బస్టాండు నిర్మించి, పాతిక సంవత్సరాలు దాటిన నాటి బిల్డింగ్ నిర్మాణం తప్ప నేడు బస్టాండ్ ప్రాంతంలో కొత్తగా ఏమీ లేదని తెలిపారు.గతంలో పట్టణం పూర్తిగా సింగరేణి ఆధ్వర్యంలో ఉండేదని, నాడు సింగరేణి ప్రాంతంలో ఎక్కడ నిర్మాణాలు చేపట్టాలన్న సింగరేణి సెక్యూరిటీ విభాగం అనుమతులు తీసుకోవాల్సి ఉండగా,దానికోసం ప్రత్యేకంగా సెక్యూరిటీ విభాగం ఉండేదన్నారు. కానీ ఎప్పుడైతే సింగరేణి మార్కెట్ ప్రాంతాన్ని ప్రభుత్వానికి అప్పగించిందో నాటినుండి మార్కెట్ ప్రాంతాల్లో కబ్జాలు కొనసాగుతున్నాయన్నారు.గతంలో బస్టాండ్ చుట్టూ దాదాపు 30ఫీట్ల తో రోడ్డు ఉండేదని,కానీ నేడు షాప్ ల పేరుతో బస్టాండ్ చుట్టుపక్కల ప్రాంతం అంతా కబ్జా అయ్యిందని,దీంతో మార్కెట్ కి పోయే పట్టణవాసులకు ఇక్కట్లు తప్పడం లేదని,కూరగాయల మార్కెట్ వెళ్లే దారి పూర్తిగా కబ్జా కావడంతో ఆ దారిలో రెండు ఆటోలు ఒకేసారి వెళ్ళని పరిస్థితి ఉందని, బస్టాండ్ చుట్టూ షాప్ ల పేరుతో కబ్జాకు గురైందని తెలిపారు.ఇప్పటికైనా మంత్రి,ఆర్టీసీ అధికారులు చొరవ తీసుకొని పట్టణ బస్టాండ్ కు అన్ని బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



## క్లరికల్ సిబ్బంది సమస్యలు పట్టించుకోని గెలిచిన సంఘాలు

మందమర్రి, డిసెంబర్ 10,వార్త మిర్రర్:-సింగరేణి సంస్థలో యూనియన్లు పెట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఎక్కువ శాతం క్లరికల్ విభాగం నుండి వచ్చినవారే సంఘాలలో పెద్ద నాయకులుగా ఉన్నారని, గెలిచిన తర్వాత క్లరికల్ సిబ్బందితోనే పనులు చేయించుకుంటూ, క్లరికల్ సిబ్బందికి సంబంధించిన పలు సమస్యలు పట్టించుకోకపోవడంతో వారి అపరిష్కృతంగానే ఉండిపోతున్నాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్ ఆరోపించారు. శనివారం ఏరియా జిఎం కార్యాలయంలో క్లరికల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కోల్ ఇండియాలో అమలు అవుతున్న క్యాడర్ స్కీములు సింగరేణిలో మాత్రం అమలు చేయించడం లేదని, కనీసం కూర్చోవడానికి సైతం సరైన కుర్చీలు,కంప్యూటర్ టేబులు సైతం లేకుండా ఉంటున్నాయని, కార్యాలయల నిర్వహణ భత్యము సరిపోక ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. మరోవైపు కొత్తవారు వచ్చినప్పుడు పెట్టే కౌన్సిలింగ్ లలో సైతం సరైన ఖాళీలు చూపెట్టడం లేదని, జూనియర్లకు కౌన్సిలింగ్ పెట్టినప్పుడు సీనియర్లకు ఏరియాలో ఉన్న ఖాళీలలో నింపాల్సి ఉండగా అలా చేయడం లేదన్నారు.మరోవైపు అన్ని ఏరియాలలో ఏరియా జిఎం కార్యాలయలలో దూరం నుండి వచ్చే వారికి మధ్యాహ్నం రిఫ్రెష్ మెంట్ హాల్స్ గాని సరైన క్యాంటీన్ వసతులు గాని ఉండకపోవడంతో క్లరికల్ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని, కొత్తగా వచ్చే మహిళా ఉద్యోగుల చిన్న పిల్లల కొరకు క్రచ్, ఆయా ను ఏర్పాటు చేయాల్సి ఉండగా సిఐటియు గా ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన, ఇప్పటివరకు యాజమాన్యం పట్టించుకోలేదని ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి, గెలిపిస్తే, కార్యాలయల సిబ్బంది సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని,అదేవిధంగా క్లరికల్ యాక్టింగ్ చేస్తున్న వారిని గుర్తించేలా సరైన విధానం రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి,ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడు వడ్లకొండ ఐలయ్య, కేకే ఓసిపి ఫిట్ కార్యదర్శి మేడి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన..

### మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ డిసెంబర్ 10 అసెంబ్లీలో మునుగోడు ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తరంతరం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనికిమొట్టమొదటిసారిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రావడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడుబోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బ్లాక్ ఎస్సీ సెల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఉదరి నరసింహ, పలువురు నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# మన కర్మలకు పద్దెనిమిది మంది సాక్షులు



వార్త మిర్రర్ ప్రతినిధి రాయికల్ డిసెంబర్ 10మన కర్మలకు పద్దెనిమిది మంది సాక్షులు.చుట్టూ ఎవరూ లేనప్పుడు తప్పుడు పనులకు తెగించడం మానవ బలహీనత . కానీ 'మేము ఒక్కరమే కదా ఉన్నాము, నన్ను ఎవరూ గమనించడం లేదు' అని మనిషులు అనుకోవటం చాలా పొరపాటు . మనిషి ఏ పని చేస్తున్నా నిశితంగా గమనించేవి మూగసాక్షులు పద్దెనిమిది ఉన్నాయి . అవి నాలుగు వేదాలు, పంచభూతాలు, అంతరాత్మ, ధర్మం, యముడు, ఉభయ సంధ్యలు, సూర్య చంద్రులు, పగలు, రాత్రి వీటినే అష్టాదశ మహా పదార్థాలు అంటారు . ఈ మూగసాక్షులు మనిషిని అనుక్షణం నీడలా పర్యవేక్షిస్తుంటాయి . ఇవి మనలోకంలోని న్యాయస్థానాల్లో సాక్ష్యం చెప్పపోవచ్చును గాని, వీటి గమనిక నుండి మనిషి తప్పించుకోవడం సాధ్యపడదు .దీన్ని గుర్తించలేని కారణంగానే ఇవన్నీ జడ పదార్థాలేనని, సాక్ష్యం చెప్పడానికి నోరులేనివని మానవుడు భ్రమపడుతుంటాడు . ఈ మహాపదార్థాలు రహస్యయంత్రాల వంటివి . అవి మనిషి ప్రతి చర్యనూ నమోదు చేస్తాయి . ఆ నివేదికల్ని విధికి చేరవేస్తాయి . అది వాటిని కర్మలుగా మలుస్తుంది . మనిషి చేసే పనులు మంచి అయితే సత్కర్మలుగా, చెడ్డవి అయితే దుష్కర్మలుగా విధి నిర్ణయిస్తుంది . సత్కర్మలకు సత్కారాలు, దుష్కర్మలకు జరిమానాలు అమలవుతాయి . అవి ఏవో మరుజన్మకో ఆ తరువాతో ఫలిస్తాయని అనుకోకూడదు, ఈ జన్మలోనే అమలు చేయబడవచ్చు . ఇది నిరంతరాయంగా సాగిపోయే సృష్టిపరిణామక్రమం . అంతరాత్మ అనేది ఒకటుందని ప్రతి మనిషికీ తెలుసు . అది మనం చేసే పని మంచిదా ? చెడ్డదా ? అనే విషయాన్ని ఎప్పటికప్పుడే చెప్పేస్తుంది, కానీఆవేశం,కోపం,క్షణికావేశం తో విచక్షణ కోల్పోయిన వ్యక్తి అంతరాత్మ సలహాను కాలరాస్తాడు అది అనర్థాలకు దారితీయటం మనందరికి అనుభవమే .ఒక్కోసారి అంతరాత్మ నిలదీస్తున్నప్పుడు పశ్చాత్తాపంతో సిగ్గుతో తలదించుకుంటాం, కానీ దీన్ని మనమెవరితోనూ పంచుకోము . అందువల్ల అంతరాత్మ అనుభవపూర్వకంగా నిజమైనప్పుడు మిగతా పది హేడు కూడా నిజమేనని గ్రహించగలగటం వివేకం .నలుగురికీ తెలిసేలా దానధర్మాలు, క్రతువులు, పూజలు నిర్వహించాలన్న కుతూహలం అవివేకం .అష్టాదశ సాక్షులు ఎల్లవేళలా గమనిస్తున్నాయంటే, ఎవరు చూడాలో వాళ్ళు చూస్తున్నట్లేగా అర్థం . ఈ ఎరుక కలిగినప్పుడు ఏ మనిషీ చెడ్డ పనులు చేయటానికి తెగించడు .ఎవరు చూసినా చూడకపోయినా మంచితనంతో, తోటి వారికి సాధ్యమయినంత సహాయం చేయాలనే సత్‌సంకల్పంతో జీవితాన్ని గడపడం ఉత్తమం . ఈ జ్ఞానం వల్ల మనిషి సాధ్యమైనన్ని మంచిపనులు చేయడానికి పప్రయత్నిస్తూ సుఖశాంతులకు నోచుకుంటాడు."సర్వే జనా సుఖినోభవంతు".
తిరుమల శంకర్ (సామాజిక వేత్త)



## శ్రీ శ్రీ శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయలో అన్నదాన కార్యక్రమం

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ డిసెంబర్ 10చౌటుప్పల శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంసుర్వి నరసింహ గౌడ్ మంజుల దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా అన్నదానం ప్రభు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అయ్యప్ప స్వామి నమ్ముకున్న వారికి అన్ని విధాల భగవంతుడు తోడుగా ఉంటాడు కోరుకున్న ప్రతి ఒక్క కోరిక నెరవేరి వారి కుటుంబం వృద్ధి చెందుతుంది అన్నారు. స్వామివారు మా కుటుంబాన్ని ఎల్లవేళలా చల్లగా కాపాడు చున్నారు అన్నారు. అయ్యప్ప స్వామినీ వారిని నమ్ముకుంటే కోరుకున్న కోరికలు ప్రతి ఒక్కటి స్వామివారు నెరవేరుస్తున్నాడు.అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం ఆ భగవంతుడు ప్రతి ఒక్కరి కోరికలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవం అయ్యప్ప స్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి,తూర్పాటి శంకర్ గురుస్వామి,చింతల సాయిలు,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, సుక్క సుదర్శన్, పెద్ద గొని రమేష్ గౌడ్,అంతటి రాము,గుత్తికొండ సుధీర్,తూర్పునూరు నాగరాజు,అనంతరామయ్య చౌదరి, కిలారి రవణ,మాదాని సంపత్, తదితరులు పాల్గొన్నారు..

## పాల లారీ ఢీకొని ప్రత్యూష అనే విద్యార్థిని మృతి



వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 10ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన పంది ప్రత్యూష 19 సంవత్సరాలు ఖానాపూర్ చౌరస్తా నుండి నడుచుకుంటూ వెళ్తుండగా పాల లారీ వెనక నుండి వచ్చి ఢీకొనగా బాలిక అక్కడికక్కడే కుప్ప కూలిందని స్థానికుల సమాచారం. తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న ఆ బాలికను ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా అప్పటికే అమ్మాయి మరణించినట్టు వైద్యులు తెలియజేశారు. పాల లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో అమ్మాయి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని తెలుస్తోంది. బాలిక తల్లిదండ్రులు ఖానాపూర్ గ్రామస్తులు ప్రజాప్రతినిధులు నిందతునికి తగిన శిక్ష విదించి తగిన న్యాయం కోరుతున్నారు.



## నేనావత్ సూర్య చింతపల్లి ఎస్ఐ కొట్టడం వల్లే మరణించాడు మృతుని బంధువులు

చింతపల్లి వార్త మిర్రర్ డిసెంబర్ 10చింతపల్లి మండలం పోలేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పాలెం తండాకు చెందిన నేనావత్ సూర్య(50 తండ్రి గాంస్య చనిపోయాడని ఆరోపిస్తూ ఆయన బంధువులు ఆదివారందేవరకొండ ప్రభుత్వ దావఖాన ముందు ఆందోళన దిగారు. పూర్తివివరాల్లోకి వెళ్తే చింతపల్లి మండలంలోని పోలేపల్లి రాంనగర్‌గ్రామపంచాయతీ పరిధిలోని పాలెం తండాకు చెందిన ముగ్గురుఅన్నదమ్ముల మధ్య భూ వివాదం సంవత్సర కాలంగానడుస్తున్నాయి. అయితే ఆ కేసు విచారణ నిమిత్తం మృతుడుసూర్యను ఆదివారం చింతపల్లి ఎస్సై పోలీస్ స్టేషన్ కు పిలిపించారు. సాయంత్రంవరకు పోలీస్ స్టేషన్ లోనే ఉన్న సూర్య అకస్మాత్తుగా అపస్మారకస్థితిలోకి వెళ్లాడని పోలీస్ స్టేషన్ సిబ్బంది తెలుపుగా అతనినిబంధువులు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.అక్కడికి వెళ్లాక పరిశీలించిన వైద్యులు అప్పటికే సూర్య మృతిచెందినట్లు పేర్కొన్నారు. వీరి ముగ్గురిలో చనిపోయిన అతనుపెద్ద కుమారుడు బంధువులంతా ఒక్కసారిగా ఆందోళనకు దిగి చింతపల్లి ఎస్సై కొట్టడం వల్లే చనిపోయాడని అక్కడ నిరసనకు దిగారు.ఈ విషయంపై జరిగిన వాస్తవాలు ఏంటో తెలుసుకోవాలనిస్థానిక ఎస్సై కు ఫోన్ చేస్తే అందుబాటులో లేదని తెలిసింది. సాయంత్రం సమయంలో చింతపల్లి పోలీస్ స్టేషన్ కు సిఐ, డిఎస్పి చేరుకోని వాకబు చేసిన అనంతరం జిల్లా ఎస్పీ అపూర్వరావు చేరుకుని పరిస్థితిని తెలుసుకున్నారు. వాస్తవాలను తెలుసుకొని నిర్ణయం తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. అనంతరం చింతపల్లి ఎస్ఐని వి ఆర్ కు అటాచ్ చేస్తున్నట్టు ఎస్పీ తెలిపారు . విచారణలో ఏం తెలుస్తుందో వేచి చూడాల్సిందే.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం రిజర్వేషన్లు మారుతాయా

## పాత రిజర్వేషన్లు కొనసాగేనా...?




దేవరకొండ డిసెంబర్ 10 వార్త మిర్రర్ తెలంగాణరాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలకు 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రస్తుతం కొనసాగుతున్న పాలకవర్గం పదవీకాలం 2024 జనవరి 31న వస్తుంది. 2024 ఫిబ్రవరి నుండి నూతన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నిక కావలసి ఉంటుంది. 2018 లో పాలకవర్గం రిజర్వేషన్ 5 సంవత్సరాలకు ఒక కాలపరిమితి, మరొక 5 సంవత్సరాలకు 2 పర్యాయములు సర్పంచులు, వార్డు సభ్యులు 10 సంవత్సరాల కాలానికి ఒకే రిజర్వేషన్ కొనసాగుతుందని చట్టం చేయడం జరిగింది. ఈ విధానం రూపొందించిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మారింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతున్న ప్రభుత్వం గత ప్రభుత్వం రూపొందించిన10 సంవత్సరాల కాలపరిమితి మరియు రెండు పర్యాయాల రిజర్వేషన్ మారుస్తుందా...? లేదా అనేది రాజకీయ నాయకుల సమాలోచన గ్రామపంచాయతీ ఎన్నికల కోసం సిద్ధమవుతున్న ఆశావాహులు ఆశతో రిజర్వేషన్ మారుతుందా...? లేదా అని రాజకీయ నాయకులు సందిద్ధ%శీ% లో ఉన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ, జనరల్, మహిళా రిజర్వేషన్ ఆశావాహులు అవకాశం కోసం వేయి కండ్లతో ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ వద్ద 224 నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు గురించి గవర్నర్ సంతకం కోసం ఫైల్ పెండింగ్లో ఉంది. ఎన్నికల నోటిఫికేషన్ సమయం వరకు నూతన 224 గ్రామ పంచాయతీల ఏర్పాటు గురించిన పెండింగ్ ఫైల్ పై సంతకం పెడితే మొత్తం 12,769 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒకవేళ గవర్నర్ సంతకం కానీ 224 నూతన గ్రామపంచాయతీలో ఏర్పాటు గురించిన అంశం పెండింగ్లో ఉంటే పాత గ్రామపంచాయతీలు అయిన 12,769 గ్రామపంచాయతీలకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2024వ సంవత్సరం ఎన్నికల సంవత్సరం గా మారుతుంది. ఎందుకనగా 2024 గ్రామపంచాయతీ ఎన్నికలు, మండల పరిషత్తు ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జిల్లా పరిషత్ చైర్మన్ ఖాళీ అయినా శాసనమండలి సభ్యుల ఎన్నిక పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి.

# ఘనంగా పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 10... పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.వార్షిక దినోత్సవం సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకుడు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ మల్కా కొమురయ్య హాజరయ్యారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య, రిటైర్డ్ ఐఏఎస్ ఎంజే అక్బర్, సింగర్ ప్రణతి, వీరితోపాటు మొయినాబాద్ కు చెందిన పలువురు నాయకులు కూడా హాజరయ్యారు. అతిథులు లాంఛనంగా జ్యోతి ప్రజ్వలనతో చేయడంతో కార్యక్రమం ప్రారంభమైంది. చైర్మన్, ప్రిన్సిపాల్ హేమ మాడభూషి, మరియు వైస్ ప్రిన్సిపాల్ మీను ప్రముఖ అతిథులను పరిచయం చేసి సత్కరించారు.ఈ కార్యక్రమంతా ఆటపాటలతో అతిధుల రాకలతో ఎంతో కోలాహలంగా జరిగింది. విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు, పాల్గొన్న విద్యార్థి తల్లిదండ్రులందరూ ఎంతో ఆసక్తిగా వీక్షించారు.అదేవిధంగా వార్షిక దినోత్సవం ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథుల పరిచయంతో మొదలైంది. గౌరవ అతిథిగా విచ్చేసిన పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మల్కా కొమరయ్య మాట్లాడుతూ గండిపేట శాఖ ప్రిన్సిపాల్ హేమ మాడభూషి మరియు ఆమె బృందం కృషితో పాఠశాల ఈ స్థాయికి ఎదిగిందన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు" అంతే కాకుండా పి ఐ ఎస్ గండిపేటకు చెందిన విద్యార్థులు క్రీడలు మరియు ఆటలలో జాతీయ మరియు అంతర్జాతీయం స్థాయిలో రాణించినందుకు ఆయన అభినందించారు.ఇది రాబోయే సంవత్సరాలలో విద్యార్థులకు ప్రత్యేకమైన కేంద్రంగా ఉంటుందని వాగ్దానం చేశారు.వేద యుగం నుండి నేటి జాతీయ విద్యా విధానం నుండి ఇప్పటివరకు మారిన విద్యా వ్యవస్థ విధానాన్ని ఆధారంగా చేసుకొని ప్రదర్శనలు ప్రదర్శించబడింది. స్వాతంత్ర్యం వచ్చిన ప్రారంభ సంవత్సరాల్లో నిర్వాహకులు, విద్యావేత్తలు మరియు శాస్త్రవేత్తలు- ఇటీవల వ్యాక్సిన్లు, రాకెట్లు, ఉపగ్రహాలు ప్రయోగించడం ద్వారా ప్రపంచానికి 'జీరో' వంటి సహకారం అందించిన మన దేశానికి చెందిన సొంత శాస్త్రవేత్తలు ఇవన్నీ నాటకీయంగా ప్రదర్శించబడ్డారు. ఇవి చూసి ప్రేక్షకులుగా ఉన్న ప్రతి ఒక్కరూ మంత్ర ముగ్దులయ్యారు.ఉన్నత విద్య వార్షిక దినోత్సవం, ఉదయించే సూర్యుని వలె విజ్ఞానం వెల్లివిరియాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం పురాతన వ్యవస్థతో ప్రారంభమై భక్తి ఉద్యమం వైపు మళ్లింది. తర్వాత పైకి లేచింది.గండిపేట పీ.ఐ.ఎస్ వైస్ ప్రిన్సిపాల్ మీను కృతజ్ఞతలు తెలిపారు. అతిథులు, తల్లిదండ్రులకు, వారి విలువైన సమయాన్ని కేటాయించి విద్యార్థుల కోసం వచ్చినందుకు ఇంచార్జ్ లు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో నేనావత్ బాలు నాయక్ కు అవకాశం ఇవ్వాలి

### పేదింటి బిడ్డగా పేదలకు సమన్యాయం చేసే వ్యక్తి నేనావత్ బాలు నాయక్

### టిపిసిసి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నర్రబాలు



దేవరకొండ డిసెంబర్ 10 వార్త మిర్రర్ కాంగ్రెస్ పార్టీ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని టిపిసిసి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నర్రబాలు కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా తీర్పుతో ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీకి, అఖండ మెజారిటీ విజయాన్ని అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వారి అభ్యున్నతికి కృషి చేయాలంటే గిరిజన స్థాయి ముద్దుబిడ్డగా అంచలంచలుగా ఎదిగిన దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని, ఆయన డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో వెనుకబడిన గిరిజన ముద్దుబిడ్డగా తన చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ అనుభవం ఉన్న మార్కెట్ కమిటీ చైర్మన్ గా, దేవరకొండ ఎమ్మెల్యేగా, నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన అనుభవం నేనావత్ బాలునాయక్ ఉందని అలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇస్తే వెనుకబడిన ప్రాంతాలు సమన్యాయం చేకూర్చాతాడని ఆయన తెలిపారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల పేదేంటి బిడ్డలకు అండదండగా వారిని అన్ని రకాలుగా ప్రగతి పథంలో నడిపేందుకు ఆయన కృషి చేస్తారని వారు తెలియజేశారు. దేవరకొండ నియోజకవర్గం లో 2009 నుండి 2014 వరకు ఎమ్మెల్యేగా పనిచేసిన నేనావత్ బాలునాయక్ గారు దేవరకొండ నియోజకవర్గం తన వంతు ముఖ్యపాత్ర పోషించారని వారు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం లో వంద పడకల ఆసుపత్రి, ఆర్డిఓ కార్యాలయం పలు ప్రభుత్వ కార్యాలయాలకు నాంది పలికారని ఆయన ప్రత్యేక చొరవతో దేవరకొండ నియోజకవర్గం లో ప్రభుత్వ కార్యాలయాలు, కాలేజీలు ఏర్పాటు చేశారని ఇలాంటి వ్యక్తికి మంత్రి పదవి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇస్తే ఆ పదవి కి సముచిత న్యాయం చేస్తారని వారు అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో అనునిత్యం వారి వెంటే ఉంటూ కార్యకర్తలలో ఆత్మస్థైర్యం నింపాడని, ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ నాయకులను కాపాడుకుంటూ వచ్చారని దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా మల్చిన వ్యక్తిగా నిలిచారని వారు తెలియజేశారు. దేవరకొండ నియోజకవర్గం లో ప్రజల కోసం ప్రతిపక్షంలోను, ఎమ్మెల్యే గా పనిచేస్తున్న సమయంలో ఏనాడు కార్యకర్తలను మరవని వ్యక్తిగా బాలునాయక్ ఉన్నారని దేవరకొండ నియోజకవర్గం ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చొరవ మేరకు నేనావత్ బాలు నాయక్ ను మంత్రిగా పదవి బాధ్యతలు చేపడితే తన అప్పగించిన మంత్రి పదవికి సంపూర్ణ న్యాయం చేకూరుస్తారని దేవరకొండ నియోజకవర్గం లో ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారని వారు తెలిపారు.



## దేవరకొండలో మహాలక్ష్మి

## ఉచిత బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్

### మహిళలు మహాలక్ష్మి ఉచిత బస్సును సద్వినియోగం చేసుకోవాలి

### దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్

దేవరకొండ డిసెంబర్ 10 వార్త మిర్రర్ :ఆడపడుచులకు ఆర్టీసీ బస్ ప్రయాణ సౌకర్యం ఉంటుంది. ఆడపడుచులు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీగా ప్రయాణం చేయాలనీ దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం నాడు దేవరకొండ పట్టణ స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద మహాలక్ష్మి పథకాన్ని ఆయన అనంతరం ఆర్టీసీ బస్సుల్లో మహిళలతోపాటు బస్సులో ఆయన సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఆడపడుచులు మహిళా మణులు ఎక్కడికైనా ఫ్రీగా ప్రయాణించవచ్చు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు మేరకు ఆరోగ్యానికి పథకాలను అధికారంలోకి వచ్చిన వంద రోజులలో అమలు చేస్తామన్న కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాన్ని అమలుపరచామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారతవైపు నూతనడుగులు వేస్తుందని వారి కి అన్ని రంగాలలో మహిళలకు సముచిత స్థానాన్ని కల్పిస్తామని ఆయన అన్నారు. దేవరకొండ నియోజకవర్గం మహాలక్ష్మి పథకాన్ని దేవరకొండ నియోజకవర్గం మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్టిసి డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్, చిత్రియాల పిఏసిఎస్ చైర్మన్ రెడ్డి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ ఏవి రెడ్డి,దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి యునుస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ్ర శ్రీశైలం యాదవ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ,ఎంపీపీ నల్ల గాసు జాన్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్, సిరందాసు కృష్ణయ్య , చందంపేట ఎంపిపి పార్వతి, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ నేతాల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ ,17వ వార్డ్ కౌన్సిలర్ చిత్రం శ్రీవాణి ప్రదీప్ ,ముక్క మాల వెంకటయ్య, తిప్పర్తి రుక్మారెడ్డి, కోర్ర రామ్ సింగ్, బత్తుల అమర్ ,వైయస్ కరుణాకర్, కొండ్ర సుర్జిత్ యాదవ్, పాండు నాయక్, నేనావత్ కుమార్, గెలువయ్య, రమాశంకర్ ,ఎంపిటిసి గౌతమి, సఫియా, అశోక్ , చెవ్వ వెంకటయ్య ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ సిఐ ధీరావత్ భారతి భాయ్, ఎం ఎఫ్ సునీత ఏ డి సి అంజయ్య సంక్షేమ సంఘం కె రామకోటి ,పాండురంగ చారి, ఆర్ఎస్ రావు ,ఎన్ వి నారాయణ, కే వెంకటేశ్వర్లు, ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు.



## మర్యాదపూర్వకంగా దేవరకొండ ఎమ్మెల్యే ను కలిసిన చింతపల్లి కాంగ్రెస్ నాయకులు

చింతపల్లి, వార్తమిర్రర్ డిసెంబర్ 10దేవరకొండ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ సాధించిన కాంగ్రెస్ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌హైదరాబాద్ నుండి దేవరకొండకు వస్తున్న సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు చింతపల్లి కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి ,పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, సలీం,కాసరపు శ్రీనివాస్, గూడెల్లి వెంకటయ్య, గువ్వల శ్రీనివాస్ రెడ్డి,సిద్ధు, పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ డిసెంబర్ 102006 2007 పూర్వ విద్యార్థుల సమ్మేళనం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘనంగా నిర్వహించడం జరిగింది. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విద్యార్థులు పాల్గొని ఆనాటి మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులను వారి యొక్క చక్కటి సందేహాలతో ఇక భవిష్యత్తులో ఉత్తమ మార్గాల్లో ప్రయాణించాలని వారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శివ కుమార్, ఉపాధ్యాయులు జానకి రాములు, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, యాదగిరిగుట్ట ప్రధానోపాధ్యాయులు నిర్మల, అరుణ కుమారి, శోభారాణి, ఝాన్సీ లక్ష్మి రాణి, గోశిక బాల నరసింహ, పాల్గొన్నారు...

# 69 వసంతాల అపురూప రాతి కట్టడం నాగార్జునసాగర్ డ్యాం

## తెలుగు రాష్ట్రాల అన్నపూర్ణ ఆధునిక కట్టడం నాగార్జునసాగర్ నిర్మాణం



నాగార్జునసాగర్ డిసెంబర్ 10 వార్త మిర్రర్ :మానవమేదో వికాసానికి ప్రతీక. భారత దేశ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి అత్యుత్తమ కీర్తి చంద్రిక. శ్రమ శక్తిని రుజువు చేసిన కరదీపిక. తెలుగు రాష్ట్రాలను అన్నపూర్ణగా పైరు పచ్చలతో సింగారించిన అద్భుత నిర్మాణ సౌధం నాగార్జునసాగర్ ప్రాజెక్టు. అసమానమైన రాతి కట్టడంగా రూపు దాల్చిన శ్రమ సౌధం. లక్షల మంది శ్రేయాన్ని అక్షయనం చేసిన శిలాక్షరమైన ఈ నవ దేవాలయానికి (డిసెంబర్ 10వ తేదీ) నేటితో 68 ఏళ్లు నిండి 69వ వడి లోకి అడుగపెట్టింది.తెలుగు రాష్ట్రాలను అన్నపూర్ణగా తీర్చిదిద్దిన ఈ మహా కట్టడం మహోన్నతమైన మానవ ప్రయత్నానికి మరుపురాని నివాళిగా నిలుస్తోంది. కరువు కాటకాలతో అల్లాడుతున్న రాష్ట్రానికి సాగునీటి ప్రాజెక్టు అవసరమని భావించి నల్లగొండ జిల్లా నందికొండ వద్ద కృష్ణానదిపై ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి పాలకులు నడుం బిగించారు. ఇంతటి అపురూపమైన ఈ ప్రాజెక్టుకు సరిగ్గా 69 ఏళ్ల క్రితం అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 1955 డిసెంబర్ 10వ తేదీన నాగార్జునసాగర్ వద్ద శంకుస్థాపన చేశారుఆనాటి ఆలోచన.. నేటీ సాగర్ జలాశయం..1900 సంవత్సరం నుంచి కృష్ణానదిపై రిజర్వాయర్ నిర్మించాలనే ఆలోచన నాటి బ్రిటిష్ పాలకులకు కలిగింది. కృష్ణా జలాలు సద్వినియోగం చేసుకోవాలని తొలి నుంచి జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన ముక్త్యాల రాజా ప్రయత్నాలు ప్రారంభించారు. ఆకలి చావులు, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆహారోత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించాలని నవభారత నిర్మాత, తొలి భారత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నిర్ణయించారు. ఇందుకోసం తొలి పంచవర్ష ప్రణాళిక నుంచే సాగునీటి పథకాలు, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అందులో భాగంగానే దక్షిణాదిన నాగార్జునసాగర్ కు శ్రీకారం చుట్టారుప్రపంచంలోనే అతిపెద్ద మానవ నిర్మిత రాతి కట్టడం..1955 డిసెంబర్ 10వ తేదీ నుంచి రోజుకు 45 వేల మంది 12 ఏళ్ల పాటు శ్రమించారు. మొత్తం 19 కోట్ల 71 లక్షల మంది ఈ మహా యజ్ఞంలో పాలుపంచుకుని ప్రపంచంలోనే అతి పెద్ద మానవ నిర్మితమైన కట్టడాన్ని ఆవిష్కరించారు. దీన్ని 1964లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ కాలువలకు నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి మొత్తం 98 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చయింది. ఇప్పుడైతే వేలకోట్ల రూపాయలు వెచ్చించిన సాధ్యం కాని పని.ఆధునిక దేవాలయంగా.. నాగార్జుసాగర్..భారత తొలిప్రధాని పండిట్ జనహర్ లాల్ నెహ్రూ శంకుస్థాపన చేసిన సందర్భంలో నాగార్జున సాగర్ ను 'ఆధునిక దేవాలయంగా' అభివర్ణించారు. ధాన్యాగారంగా విరాజిల్లి, ఆహారోత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి, గ్రామీణ ఆర్థిక, సాంస్కృతిక వికాసానికి తోడ్పడింది. వ్యవసాయాభివృద్ధికి, దాని ద్వారా గ్రామీణ ఆర్థిక వికాసానికి సాగర్ జలాశయంతో బీజం పడింది.ప్రాజెక్టు ప్రత్యేకతలు..ఈ ప్రాజెక్టు ప్రత్యేకతలు అన్నీ ఇన్ని కావు. ప్రపంచంలోనే అతిపెద్ద రాతి కట్టడంగా ఉన్న ఈ ప్రాజెక్టు 110 చదరపు మైళ్ళ విస్తీర్ణం కలిగిన జలాశయం ఉంది. గరిష్ట నీటి సాయి మట్టం 590 అడుగులతో 408 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మించారు. మొత్తం ఆనకట్ట 5 కిలోమీటర్ల పొడవు కాగా, ప్రధాన డ్యాం 1.7 కిలోమీటర్లు, కుడి ఎర్త్ డ్యాం 1.8 కిలోమీటర్లు, ఎడమ ఎర్త్ డ్యాం 2.5 కిలోమీటర్లు ఉంది. 26 క్రస్ట్ గేట్లతో అద్భుతంగా నిర్మించారు. ప్రపంచంలోనే అత్యధిక డిశ్చార్జి సామర్థ్యం కలిగిన కాలువగా కుడి కెనాల్ కు పేరుంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో కట్టిన ఈ ప్రాజెక్టు దేశంలోని ప్రాజెక్టులకు తల్లి లాంటిది22 లక్షల ఎకరాలకు సాగునీరు..తెలుగు రాష్ట్రాల్లోని ఐదు జిల్లాల్లో కుడి, ఎడమ కాలువల ద్వారా 22 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ఈ ప్రాజెక్టు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాలకు సాగునీరు.. వేలాది గ్రామాలకు తాగునీరు అందిస్తోంది. కోట్ల గొంతుకలను తడుపుతున్న బహుళార్థ సాధక ప్రాజెక్టు ఇది. హైలెవల్, లోలెవల్ కెనాల్ ద్వారా మరిన్ని ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎవిమ్మార్పీ ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ జంట నగరాలతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 600గ్రామాలకు తాగునీరు అందిస్తుంది.తెలుగు రాష్ట్రాలకు విద్యుత్ వెలుగులు..తెలుగు రాష్ట్రాలకు వరప్రదాయినిగా కాకుండా విద్యుత్ వెలుగులను కూడా అందిస్తోంది. బహుళార్థ సాధక ప్రాజెక్టుగా ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్.. సాగు, తాగు నీరే కాదు తెలుగు రాష్ట్రాలకు విద్యుత్తు వెలుగులను కూడా విరిజిమ్ముతోంది. ఇది జాతీయ గ్రిడ్‌కు విద్యుత్ ఉత్పత్తికి కూడా మూలం. కుడి కాలువ విద్యుత్తు కేంద్రం ద్వారా 90యూనిట్లు, ఎడమ కాలువ ద్వారా 60యూనిట్లు విద్యుత్తు, మెయిన్ పవర్ హౌజర్ నుంచి 815మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుంది.చారిత్రాక ప్రాంతంలో సాగర్ నిర్మాణం..నాగార్జున కొండ ప్రాంతంలో ఒకనాడు నెలకొన్న విజయపురి పట్టణం జలాశయంలో అంతర్భాగమైనప్పటికీ నేడు చారిత్రిక, ఆధ్యాత్మిక కేంద్రంగా ఉపయోగపడుతోంది. బుద్ధ భగవానుడి సందేశం.. ఆచార్య నాగార్జునుడి బోధనలతో ఈ ప్రాంతం చారిత్రాకంగా ప్రాధాన్యత ఏర్పింది. సాగర్ నిర్మాణ త్రవ్వకాల్లో అనేక బౌద్ద చరిత్ర ఆనవాళ్లు,30 బౌద్ధ విహారాలు, దేవాలయాలు, విగ్రహాలు వెలుగుచూడగా వాటిని సాగర్ కొండపై మ్యూజియంలో కొలువుతీర్చారుసిరులు పండిచుకున్న రైతులు..జలాశయం నిర్మాణం తర్వాత అన్ని రంగాలలోనూ రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి, ప్రజల జీవన నాగరికత, సుఖ సంతోషాలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు దోహదపడింది. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆయకట్టు రైతులు సిరులు పండించు కున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం తర్వాతే నోట్లోకి నాలుగు వేళ్లు వెళ్లాయని రైతులు చెబుతున్నారు. కరువు కాటకాలతో అల్లాడుతున్న తమకు ఈ ప్రాజెక్టు దేవాలయంగా మారిందని రైతులు చెబుతున్నారు. ప్రాజెక్టు వల్లే అన్నం మెతుకులు తింటున్నామని దేశానికి అన్నం పెడుతున్నామని ఆయకట్టు రైతులు చెబుతున్నారుప్రపంచ పర్యాటక కేంద్రంగా నాగార్జునసాగర్..ఇది ఒక ప్రపంచ పర్యాటక కేంద్రం. ప్రాజెక్టును చూడటానికి ప్రపంచంలోని పర్యాటకులు వస్తుంటారు. వానాకాలంలో కృష్ణమ్మ సోయగాలను తిలకించేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ప్రపంచంలోనే అతిపెద్ద మానవ నిర్మిత కట్టడం గా ఉన్న ఈ డ్యాంను చూసేందుకు పర్యాటకులు ఇష్టపడుతుంటారు. సాగర జలాల్లో తేడాతో సాగే బోట్ ప్రయాణం పర్యాటకులను ఎంతో ఆహ్లాద పరుస్తుంది. ఆచార్య నాగార్జున నేల ఇది. సాగర్ రిజర్వాయర్ మధ్యలో ఉన్న నాగార్జునకొండ మ్యూజియాన్ని, సాగర్ లోని బుద్ధవనాన్ని తిలకించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి బౌద్ధ సన్యాసులు బౌద్ధులు వస్తుంటారు.ప్రస్తుతం జలవివాదాలకు కేంద్రంగా..వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన ప్రతిసారి తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలకు కేంద్రంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు మారుతోంది. కృష్ణా జలాల పంపిణీ, ప్రాజెక్టు పర్యవేక్షణ, నిర్వహణ విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతోంది. అప్పుడప్పుడు ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి.



## రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి గా ఎన్నికైన పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర సగర యువజన సంఘం నాయకులు హైకోర్టు న్యాయవాది సందుపట్ల రామ్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా మంత్రి గా ఎన్నికైన పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం నాయకులు హైకోర్టు న్యాయవాది సందుపట్ల రామ్ సాగర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సగరుల సంక్షేమంలో బాగంగా సగర ఫెడరేషన్ కు నిధులు మంజూరు చేసి సగర కార్పోరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ గా సగరుడినే నియమించి వెనుకబడిన సగర/ ఉప్పరి జాతి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరడం జరిగింది



# ఆర్బీఐ నిర్ణయం ఇచ్చిన జోష్

## తొలిసారి 21 వేల మార్కును తాకిన నిఫ్టీ




ముంబై: స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను మూటగట్టుకున్నాయి. ఏడు రోజుల వరుస ర్యాలీ నుంచి గురువారం విరామం తీసుకున్న దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు మళ్లీ పుంజుకున్నాయి. కీలక వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించడంతో సూచీలు శుక్రవారం సరికొత్త గరిష్ఠాలను తాకాయి. తర్వాత అమ్మకాల సెగతో ఓ దశలో దాదాపు ఫ్లాట్‌గా మారాయి. తిరిగి కొనుగోళ్ల అండతో వెంటనే పుంజుకొని ఇంట్రాడే గరిష్ఠాలను నమోదు చేశాయి. దీంతో వరుసగా ఆరో వారమూ ప్రధాన సూచీల్లో నికరంగా లాభాలు నమోదయ్యాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఉదయం 69,666.38 దగ్గర లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 69,893.80 దగ్గర జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 303.91 పాయింట్లు పుంజుకొని 69,825.60 దగ్గర స్థిరపడింది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 20,934.10 దగ్గర ప్రారంభమై రోజులో 21,006.10 వద్ద ఆల్‌టైం గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 68.25 పాయింట్లు లాభపడి 20,969.40 దగ్గర స్థిరపడింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.38 దగ్గర నిలిచింది. సెన్సెక్స్‌-30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, విప్రో, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్ అండ్ టీ, ఎస్‌బీఐ షేర్లు అత్యధికంగా లాభపడ్డ వాటిలో ఉన్నాయి. ఐటీసీ, ఎం అండ్ ఎం, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, పవర్ గ్రిడ్, మారుతీ, సన్ ఫార్మా, రిలయన్స్ షేర్లు నష్టపోయాయి. కాగా ఆర్‌బీఐ వరుసగా ఐదోసారి రెపోరేటును 6.5 శాతం దగ్గర యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటన వెలువడిన వెంటనే సూచీలు భారీగా పుంజుకున్నాయి. మరోవైపు ఈ ఆర్థిక సంవత్సరం వృద్ధిరేటు అంచనాలను 6.5 శాతం నుంచి 7 శాతానికి ఆర్‌బీఐ పెంచడం కూడా మార్కెట్లకు సానుకూలంగా మారింది.

# 83.40 వద్దకు రుపీ

ముంబై, డిసెంబర్ 8: డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మరో 4 పైసలు పడిపోయింది. దీంతో శుక్రవారం ఫారెక్స్ ట్రేడింగ్‌లో 83.40 వద్ద భారత కరెన్సీ నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లలో అమెరికా కరెన్సీ బలపడటం, ముడి చమురు ధరలు మళ్లీ పుంజుకుంటుండటం.. రూపాయిని దెబ్బ తీస్తున్నాయని ఫారెక్స్ ట్రేడర్లు తాజా సరళిని విశ్లేషిస్తున్నారు. కాగా, ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్ వద్ద రూపాయి మారకం విలువ 83.35 దగ్గర మొదలై, 83.40 వద్ద ముగిసింది. గురువారం కూడా రూపాయి విలువ 4 పైసలు దిగజారి 83.46 వద్ద స్థిరపడిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజా ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వైఖరితో సమీప భవిష్యత్తులో రూపాయి పుంజుకోవచ్చున్న అంచనాల్ని నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. రికార్డు స్థాయి లాభాల్లో ట్రేడ్ అవుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు కూడా రుపీని బలపర్చగలవని చెప్తున్నారు.

## యూ-ట్యూబ్'లో కంటెంట్ క్రియేటర్ల నియంత్రణకు ఇలా చేయొచ్చు..




కంటెంట్ క్రియేటర్ల కోసం ప్రముఖ సోషల్ మీడియా వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూ-ట్యూబ్ కొత్త ఫీచర్ అందుబాటులోకి తెచ్చింది. 'పాజ్' అనే పేరుతో తెచ్చిన ఈ ఫీచర్ సాయంతో పాత కామెంట్లు అలాగే కొనసాగిస్తూ, కొత్త కామెంట్లు నిలువరించవచ్చు. కంటెంట్ క్రియేటర్లకు తమ కామెంట్ సెక్షన్‌లో మరింత్ర నియంత్రణ కల్పించడమే ఈ ఫీచర్ లక్ష్యం. ఇప్పటి వరకూ యూ-ట్యూబ్‌లో వీడియోల కింద చేసే కామెంట్లు కావాలంటే పబ్లిష్ చేసుకోవచ్చు.. లేదా పూర్తిగా డిజేబుల్ చేయవచ్చు. అలా కాకుండా కామెంట్లను మధ్యలో నిలువరించాలంటే పూర్తిగా తొలగించడం ఒక్కటే మార్గం. యూ-ట్యూబ్ తెచ్చిన ఈ ఫీచర్‌తో పాత కామెంట్లు కొనసాగిస్తూ కొత్త కామెంట్లు చేయకుండా నియంత్రించవచ్చునని యూ-ట్యూబ్ తన బ్లాగ్‌లో రాసుకుంది.

### ఆర్‌బీఐ కీలక నిర్ణయం

# యూపీఐ పేమెంట్స్ చెల్లింపు దారులకు శుభవార్త!

యూపీఐ ఖాతాదారులకు శుభర్తవార్త. యూపీఐ ట్రాన్సాక్షన్ లిమిట్‌ను పెంచుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత్ దాస్ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా యూపీఐ ద్వారా చేసే జరిపే కొన్ని ట్రాన్సాక్షన్‌లకు సంబంధించిన లావాదేవీల లిమిట్‌ను పెంచుతున్నట్లు తెలిపారు. తాజాగా, జరిగిన ఆర్‌బీఐ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఆర్‌బీఐ ప్రకటన ప్రకారం.. యూపీఐ ట్రాన్సాక్షన్ లిమిట్ గతంలో రోజుకు రూ.25,000 నుంచి రూ.1లక్ష వరకు చేసుకునే అవకాశం ఉంది. తాజాగా, యూపీఐ ద్వారా చేసే చెల్లింపులను రూ.5లక్షల వరకు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ట్రాన్సాక్షన్‌లలో హాస్పిటల్స్ బిల్స్, ఎడ్యుకేషన్ ఫీజులు సైతం ఉన్నాయి.

"యూపీఏ ద్వారా జరిపే వివిధ రకాల ట్రాన్సాక్షన్‌లపై ఆర్‌బీఐ ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూనే ఉంది. అయితే ఇప్పుడు యూపీఐ రోజువారీ ట్రాన్సాక్షన్ లిమిట్‌ను పెంచాలని ప్రతిపాదించాం. ఈ నిర్ణయం ఎవరైతే వినియోగదారులు హాస్పిటల్స్, కాలేజీల్లో పెద్ద మొత్తంలో చెల్లింపులు చేసేందుకు వీలవుతుంది" అని శక్తికాంత్ అన్నారు.

**ఈ-మ్యాన్‌డేట్ తప్పని సరి**

బ్యాంక్ ఖాతాదారులు కేబుల్ బిల్స్, మొబైల్ బిల్స్, ఓటీటీ సబ్‌స్క్రిప్షన్, ఇతర నిత్యవసరాలకు చెల్లింపులు జరుపుతుంటారు. వాటినే రికరింగ్ ట్రాన్సాక్షన్ అంటారు. సాధారంగా బ్యాంకులు అందించే డెబిట్ కార్డ్, క్రెడిట్ ద్వారా ఈ రికరింగ్ పేమెంట్స్ లిమిట్ గతంలో నెలకు రూ.15,000 మాత్రమే ఉండేది. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.లక్షకు పెంచాలని ఆర్‌బీఐ యోచిస్తుంది. అదే సమయంలో ఈ సౌకర్యాన్ని పొందాలనుకునే కస్టమర్లు 'ఈ- మ్యాన్‌డేట్' తప్పని చేసింది.




**ఈ-మ్యాన్‌డేట్ కోసం కావాల్సిన డాక్యుమెంట్లు**

ఈ-మ్యాన్‌డేట్ ఫారమ్ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటుంది. ఉదాహరణకు ఈ-మ్యాన్‌డేట్ ఆన్‌లైన్ ఎస్‌బీఐ అని గూగుల్‌లో సెర్చ్ చేస్తే ఎస్‌బీఐ అధికారిక వెబ్‌సైట్ లింక్ ఓపెన్ అవుతుంది. అక్కడ చూపించిన వివరాల్ని పొందుపరచాల్సి ఉంటుంది. ఇక ఈ -మ్యాన్‌డేట్ కోసం తప్పని సరిగా బ్యాంక్ అకౌంట్, బ్యాంక్ అకౌంట్‌కు లింక్ చేసిన ఆధార్ కార్డ్, ఫోన్ నెంబర్ తప్పని సరి .ఈ విధానంలో బ్యాంక్ అడిగిన వివరాల్ని ఖాతాదారులు అందించాల్సి ఉంటుంది. అనంతరం, రికరింగ్ పేమెంట్స్‌ను రూ.1లక్ష వరకు చేసుకోవచ్చు.

## విప్రోలో కీలక ఎగ్జిక్యూటివ్ రాజీనామా.. కారణమిదేనా..?!



దేశీయ ఐటీ దిగ్గజం విప్రో చీఫ్ గ్రోత్ ఆఫీసర్ స్టెఫానీ ట్రౌట్‌మన్ ఈ నెలాఖరులో వైదొలగనున్నారు. ఈ సంగతి శుక్రవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. శుక్రవారం ఆమె ఇచ్చిన రాజీనామా లేఖను కూడా విప్రో వెల్లడించింది. మూడేండ్లుగా స్టెఫానీ ట్రాట్ మన్ పనితీరుపై విప్రో సంతృప్తి వ్యక్తం చేసింది. ఆమె తన వ్యక్తిగత, వృత్తి పరమైన లక్ష్యాల సాధన కోసం రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. మూడేండ్ల క్రితం యాక్సెంజర్ పీఎల్సీ నుంచి స్టెఫానీ ట్రాట్‌మన్ విప్రోలో చేరారు. విప్రో డెవలప్‌మెంట్ పార్టనర్స్ విభాగానికి సారథ్యం వహించిన స్టెఫానీ ట్రాట్‌మన్.. సంస్థ బ్రాండ్ పట్ల అవగాహన మెరుగు పర్చారు. గ్లోబల్, స్ట్రాటర్జిక్ సర్యూట్ టీమ్ ఏర్పాటు చేయడంతో సంస్థ అమ్మకాల కెపాసిటీ డెవలప్ చేశారు.